

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఆరోగ్యశ్రీనీ వదలని వైసీపీ అవినీతి పందికొక్కులు
- సప్తగిరి ప్రసాద్

బాబాయ్‌ని చంపిందెవరు జగన్‌రెడ్డీ..
- నాగుల్ మీరా

8

బీసీలంటే
## బలం, భరోసా



- ఉపకులాల ఆధారంగా నాయకత్వాన్ని తయారు చేస్తాం
- బీసీల వెన్నెముక విరిచిన జగన్‌రెడ్డి
- మంగళగిరిలో 53వేల మెజార్టీతో గెలుస్తా
- జయహో బీసీ సభలో లోకేష్

4

## నాపై ఎన్ని కేసులున్నాయి?
వివరాలు తెలపాలంటూ డీజీపీకి చంద్రబాబు లేఖ

3

బీసీలకు
# అండగా.. దండిగా..
### చంద్రబాబు, పవన్ కల్యాణ్ విడుదల చేసిన బీసీ డిక్లరేషన్



బీసీ సర్వతోముఖాభివృద్ధికి సాహసోపేత వరాలను ప్రకటించాయి తెలుగుదేశం, జనసేన పార్టీలు. నెలకు రూ.4వేలు చొప్పున 50 ఏళ్లకే పింఛన్. బీసీ సబ్‌ప్లాన్‌కు భారీ కేటాయింపులు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరణ. స్వయం ఉపాధికి రూ.10వేల కోట్ల నిధులు. ఆదరణ, పలు ఇతర ప్రోత్సాహకాల పునరుద్ధరణ. పీజీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపు. రాజకీయ, సామాజిక, ఆర్థిక ఉన్నతికి పటిష్టమైన చర్యలకు హామీనిస్తూ డిక్లరేషన్ విడుదల చేశాయి.

- వివరాలు 2 పేజీలో..

52
కౌంట్‌డౌన్
## కామెంట్రీ



మంగళగిరి జయహో బీసీ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంయుక్తంగా విడుదల చేసిన 'బీసీ డిక్లరేషన్'తో తాడేపల్లి గడపలో వణుకు మొదలైంది. గత ప్రాభవానికి మించి సాధికారత కల్పించేదిగా బీసీ డిక్లరేషన్ ఉందన్న ఆనందం బీసీ వర్గాల్లో వ్యక్తమవుతుంది.

ఎవరు ఆపగలరిక
బడుగువర్గ జన హోరు!
డిక్లరేషనిచ్చెనుగా..
గతకాలపు గుండెపోగరు!

జనంలోన సగ బలం
జగనుపైన ధిక్కారం..!
తిరుగుబాటె ఆహారహం
'తెలుగు-జన' ఘన విజయం!!

వ్యక్తి కాదు బీసీలిక
ఏకోన్ముఖ మహా శక్తి..
'సిద్ధం'పై యుద్ధానికి
బాబు -పవను ధీయుక్తి!!

నాజీలు, నియంతలను
మించిన ఓ జగ'నేతా..
దక్కదులే నీకు ఇంక
గెలుపన్నది పిసరంత!!

-మహాదేవ

## బీసీల రుణం తీర్చుకునేందుకే...

- బీసీ డిక్లరేషన్ ప్రకటించాం
- జగన్‌రెడ్డిది సామాజిక ద్రోహం
- రజకులను ఎస్సీల్లో, వడ్డెర్లను ఎస్టీల్లో చేర్చేందుకు కృషి
- టీడీపీ-జనసేన పొత్తుతో వైసీపీకి డిపాజిట్లు గల్లంతు
- జయహో బీసీ సభలో చంద్రబాబు

3



## శాసించే స్థాయికి బీసీలను తీసుకెళ్తాం

- బీసీల ఐక్యతతోనే వైసీపీ భూతాన్ని తరిమి కొట్టగలం
- వైసీపీ పాలనలో బీసీలకు రక్షణ కరవైంది
- ఎస్సీ, ఎస్టీల మాదిరే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అవసరం
- జయహో బీసీ సభలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్

6

## ఎన్టీఆర్ వల్లే బీసీల ఎదుగుదల
అండగా నిలబడ్డ చంద్రబాబు: యనమల

- వివరాలు 5 పేజీలో..

## జగన్‌ను దించేస్తేనే బీసీలకు స్వేచ్ఛ
టీడీపీతోనే రాజకీయ అవకాశాలు: అచ్చెన్నాయుడు

- వివరాలు 5 పేజీలో..

## జగన్ పతనానికి బీసీ డిక్లరేషన్ నాంది
- కొల్లు రవీంద్ర

6

తూచ్.. విశాఖ హామీలను మర్చిపోండి
## పాలన.. పగటికలే!
జగన్ డ్రామాపై భగ్గుమన్న అచ్చెన్నాయుడు

10

ప్రత్తిపాటి శరత్‌పై కేసు పూర్తి బోగస్: దేవినేని

9

# బీసీలకు అండగా.. దండిగా..

## చంద్రబాబు, పవన్ కల్యాణ్ విడుదల చేసిన బీసీ డిక్లరేషన్

- **50 ఏళ్లకే పింఛన్ - నెలకు రూ.4,000**
- **బీసీ సబ్ ప్లాన్‌కు భారీ కేటాయింపులు**
- **స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్ పునరుద్ధరణ**
- **స్వయం ఉపాధికి రూ.10వేల కోట్లు**
- **ఆదరణ, పలు ఇతర ప్రోత్సాహకాల పునరుద్ధరణ**
- **పీజీ విద్యార్థులకు కూడా ఫీజు రీయంబర్స్‌మెంట్**
- **రాజకీయ, సామాజిక, ఆర్థిక ఉన్నతికి పటిష్టమైన చర్యలు**

జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులవారి (బీసీలు) సర్వతోముఖ అభివృద్ధికి త్వరలో జరగనున్న ఎన్నికల అనంతరం ఏర్పడే కొత్త ప్రభుత్వం ఐదేళ్లలో అనుసరించే విధానాలు, చేపట్టే పథకాల గురించి తెలుగుదేశం-జనసేన కూటమి మంగళవారంనాడు ఒక సాహసోపేతమైన 'బీసీ డిక్లరేషన్' ను విడుదల చేసింది. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ విధాన పత్రాన్ని గుంటూరు కు సమీపంలో జరిగిన 'జయహో బీసీ' సభలో ప్రజలముందుంచారు.

బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రగతి కోసం 10 ప్రధాన అంశాలు, 15 ఉప అంశాలతో ఈ డిక్లరేషన్‌ను సుదీర్ఘ సంప్రదింపుల ఆధారంగా రూపొందించారు. ఇప్పటివరకు బీసీల సంక్షేమాభివృద్ధి కోసం అనుసరించిన విధానాలు,ఆ వర్గాలు సాధించిన ప్రగతి, గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరించిన బీసీ వ్యతిరేక వైఖరి, సాంకేతికతతో కూడిన గ్లోబలైజేషన్ (ప్రపంచీకరణ) తరుణంలో పలు చేతివృత్తులవారితో కూడిన బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా సమీక్షించి తెదేపా-జనసేన కూటమి ఈ డిక్లరేషన్‌ను రూపొందించింది.

### బీసీ డిక్లరేషన్ లక్ష్యాలు

బీసీలకు తగు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి అధికారంలోవారి భాగస్వామ్యం పెంచటం, వారు ఆర్థికంగా స్థిరపడటానికి తగు చర్యలు చేపట్టడం.. రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించడంతోపాటు విస్తృత విద్యావ్యాప్తి ద్వారా వారిసామాజిక స్థాయిని, గౌరవాన్ని ఇనుమడింపజేయడం ఈ డిక్లరేషన్ ప్రధాన ఉద్దేశ్యమని తెదేపా బీసీ నాయకులు వివరించారు. ఈదిశలో మున్నెన్నడూ లేని విధంగా పటిష్టమైన విధానాలు, పథకాలు చేపట్టటానికి డిక్లరేషన్ తోడ్పడుతుందని వారు వివరించారు. గత తెదేపా ప్రభుత్వం చేపట్టిన పలు పథకాల పునరుద్ధరణ, భారీస్థాయిలో నిధుల కేటాయింపు, కొత్త పథకాలతో బీసీలను సొంత కాళ్లపై ఆత్మగౌరవంతో జీవించేలా చేయటం డిక్లరేషన్ స్థూల ఉద్దేశ్యం.

### డిక్లరేషన్‌లో పొందుపరచిన ప్రధాన అంశాల వివరాలు, ఉద్దేశ్యాలు:

1. *యాభై సంవత్సరాలకే నెలకు రూ. 4వేల సామాజిక పింఛన్*
   బీసీలలో అధిక శాతం వంశపారంపర్యంగా వచ్చే చేతివృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తారు. చేనేత, వడ్రంగి, కుమ్మరి, నాయీబ్రాహ్మణులు, రజక, దాసరి, గౌడ, అగ్నికుల క్షత్రియులు, యాదవులు వంటివారు ఈ కోవలోకి వస్తారు. వారు చేసే వృత్తులు, పనివాతావరణం వంటి కారణాల దృష్ట్యా వారి సగటు జీవనకాలం ఇతరుల కంటే తక్కువగా ఉంటుంది. వారి ప్రత్యేక సమస్యల దృష్ట్యా 50 సంవత్సరాలు నిండిన వారికి నెలవారీ పింఛన్‌ను అందించాలని డిక్లరేషన్ లో ప్రతిపాదించారు. తగ్గించిన వయసు అర్హత, పెంచనున్న పింఛన్ తో వారి ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుంది.
2. *బీసీ సబ్‌ప్లాన్‌కు ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్ల కేటాయింపు*
   బీసీ సబ్ ప్లాన్ నిధులను జగన్‌రెడ్డి ప్రభుత్వం దారి మళ్లించిన నేపథ్యంలో ఈ నిధులను కేవలం బీసీలకే వినియోగించేలా చట్టపరమైన చర్యలు చేపట్టడంతోపాటు.. సబ్ ప్లాన్ నిధులను భారీగా పెంచనున్నారు. ప్రత్యక్ష ఆర్థిక సహాయం, రుణాల ద్వారా బీసీలలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించటానికి, స్వయం ఉపాధి అవకాశాలను పెంచటానికి, బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి, ఉత్పాదకతను పెంచడానికి, ఇతర ప్రత్యేక అవసరాలు తీర్చడానికి ఈ నిధులను ఉపయోగిస్తారు.
3. *రాజకీయ సాధికారత*
   బీసీ వర్గాల పట్ల చిత్తశుద్ధి లేని జగన్‌రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 34శాతంగా ఉన్న బీసీల రిజర్వేషన్‌ను కాపాడలేక అది 24శాతానికి తగ్గిపోవడానికి బాధ్యులై.. మొత్తం మీద 16,800 మంది బీసీలు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యాన్ని కోల్పోయి రాజకీయ అధికారానికి దూరమయ్యేలా చేశారు. ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చాక బీసీల రిజర్వేషన్లు 34 శాతానికి పునరుద్ధరిస్తారు.
   దీంతోపాటు చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్రానికి ప్రతిపాదించటం, అన్ని సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్ అమలు, జనాభా తక్కువగా ఉండి, ఎన్నికల్లో పోటీ చేయలేని కులాలవారిని కో ఆప్షన్ సభ్యులుగా నియమించటం జరుగుతుంది.
4. *బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం*
   జగన్‌రెడ్డి పాలనలో బీసీలపై కొనసాగుతున్న నిరంతర దాడులు, 300 మందికి పైగా హత్యకు గురైన నేపథ్యంలో బీసీల రక్షణకు ప్రత్యేకచట్టాన్ని రూపొందిస్తారు. బీసీలకు పూర్తిస్థాయిలో సామాజిక న్యాయాన్ని అందించే దిశగా ఒక పరిశీలనా కమిటీని ఏర్పాటు చేసి తగు చర్యలు చేపడతారు.
5. *ఆర్థికాభివృద్ధి, ఉపాధి ప్రోత్సాహకాల పునరుద్ధరణ*
   బీసీల శ్రేయస్సు కోసం గత చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన దాదాపు 30పథకాలను జగన్‌రెడ్డి ప్రభుత్వం రద్దు చేసింది. అలా రద్దయిన 'ఆదరణ' పథకంతోపాటు ఇతర పలుప్రోత్సాహాలను పునరుద్ధరిస్తారు.జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్ల ఏర్పాటు,నిధుల విడుదల చేయటం జరుగుతుంది. మండల, నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్‌షెడ్స్, ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10వేల కోట్లు వెచ్చించనున్నారు.
6. రానున్న ఎన్నికలకు ముందు తగు పరిశీలన, సన్నాహకాలు లేకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం కుల గణనను చేపట్టిన విధానానికి భిన్నంగా..పూర్తి చట్టబద్ధంగా కుల గణన చేపడతామని బీసీ డిక్లరేషన్‌లో ప్రతిపాదించారు.
7. చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి బీమా మొత్తాన్ని రెట్టింపు చేసి పది లక్షల రూపాయలకు పెంచి, పెళ్లి కానుకలను కూడా వందశాతం పెంచి రూ.లక్ష చొప్పున అందిస్తారు.
8. శాశ్వత కుల ధృవీకరణ పత్రాలను అతి సులభంగా అందజేయటానికి తగు చర్యలు చేపడతారు.
9. బీసీలలో విద్యా వ్యాప్తికోసం గతంలో అమలు చేసిన పథకాలను పునరుద్ధరించడంతోపాటు రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా మార్చటం, ఎట్టి షరతులు లేకుండా విదేశీ విద్యపథకాన్ని అమలు చేయటం,పీజీ విద్యార్థులకు కూడా ఫీజురీయంబర్స్‌మెంట్ చేయటం,స్టడీ సర్కిల్, విద్యోన్నతి పథకాల పున:ప్రారంభాన్ని చేపడతారు.
10. బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని బీసీ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చారు.

ఈ విధంగా సమగ్ర దృష్టి, పటిష్టమైన విధానాలు, విధులు,పథకాలతో తెదేపా-జనసేన కూటమి విడుదల చేసిన 'బీసీ డిక్లరేషన్' వెనుకబడిన తరగతులవారి సర్వతోముఖ వికాసానికి బాటలు వేస్తుందని బీసీ నాయకులు, పరిశీలకుల అభిప్రాయం.




# చంద్రబాబుతోనే బీసీల అభివృద్ధి

**టీడీపీలో చేరిక సందర్భంగా గుమ్మనూరు జయరాం పసుపు కండువా కప్పి ఆహ్వానించిన అధినేత**

అమరావతి(చైతన్యరథం): బీసీల సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని వైసీపీకి రాజీనామా చేసిన మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో మంగళవారం టీడీపీ-జనసేన నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభలో చంద్రబాబు సమక్షంలో జయరాం టీడీపీలో చేరారు. చంద్రబాబు ఆయనకు పసుపు కండువాకప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జయరాం మాట్లాడుతూ టీడీపీ చేరటం చిన్నప్పుడే తప్పిపోయిన పిల్లవాడు తిరిగి సొంత ఇంటికి వచ్చిన విధంగా ఉందన్నారు. తిరిగి టీడీపీలో చేరటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వైసీపీలో స్వాతంత్ర్యం లేదు. చంద్రబాబు ఆధ్వర్యంలో ఘన విజయం సాధిస్తాం. టీడీపీలోకి రావడం చాలా ఆనందంగా ఉంది. చంద్రబాబు హయాంలోనే గ్రామాలు బాగుపడతాయి. టీడీపీ పాలనలోనే ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభిస్తాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపడం చంద్రబాబుకే సాధ్యమని జయరాం అన్నారు.

### సజ్జల, ధనుంజయరెడ్డి చెప్పిందే వేదం

అంతకుముందు మంత్రి గుమ్మనూరు జయరాం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు వివరించారు. ఎమ్మెల్యేగానూ రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. సీఎం జగన్ అనుసరిస్తున్న విధానాలు తమకు నచ్చలేదని జయరాం స్పష్టం చేశారు. తాడేపల్లిలో ఇద్దరు పూజారులు ఉన్నారని, మందిరంలో శిల్పం లాగా జగన్ తయారయ్యారని పరోక్ష విమర్శలు చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి ఏం చెబితే జగన్ కు అదే వేదం అని అన్నారు. ఈసారి కర్నూలు ఎంపీగా పోటీ చేయాలని జగన్ తనను కోరారని, కానీ ఆ ప్రతిపాదన తనకు నచ్చలేదని అన్నారు. ఇప్పటివరకు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రాజీనామా చేయగా... తొలిసారి ఓ మంత్రి వైసీపీకి గుడ్ బై చెప్పారు.



# బీసీల రుణం తీర్చుకునేందుకే...

- బీసీ డిక్లరేషన్ ప్రకటించాం
- జగన్‌రెడ్డిది సామాజిక ద్రోహం
- రజకులను ఎస్సీల్లో, వడ్డెర్లను ఎస్టీల్లో చేర్చేందుకు కృషి
- బీసీలను నాయకత్వ స్థానాల్లోకి తీసుకువస్తాం
- టీడీపీ-జనసేన పొత్తుతో వైసీపీకి డిపాజిట్లు గల్లంతు
- బీసీ జయహో సభలో చంద్రబాబు



అమరావతి, చైతన్యరథం: బీసీల్లోని 153 కులాలకు న్యాయం చేస్తామని, వారిని నాయకత్వస్థానాల్లోకి తీసుకువస్తామని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారు. బీసీల దిశ, దశ మార్చి, పార్టీకి 40 ఏళ్లుగా అండగా ఉన్న వెనుకబడిన వర్గాల రుణం తీర్చుకునేందుకే బీసీ డిక్లరేషన్ ప్రకటించామని చెప్పారు. రజకులను ఎస్సీల్లో, వడ్డెర్లను ఎస్టీల్లో చేర్చేందుకు కృషి చేస్తామని, ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు. బీసీలను పెంచిన పార్టీ టీడీపీ కాగా...బీసీలపై గొడ్డలి వేటు వేసిన పార్టీ వైసీపీ అని అన్నారు. టీడీపీ-జనసేన పొత్తుతో వైసీపీ నేతల్లో వణుకు ప్రారంభమైందని, ఇప్పటి వరకు జరిగిన మూడు సభల్లో రెండు పార్టీల మధ్య నెలకొన్న ఐక్యత చూసి వైసీపీకి ఓటమి ఖాయమైపోయిందని, మరో మూడు ఉమ్మడి సభల తర్వాత వైసీపీ అడ్రసు గల్లంతౌతుందని, ఆ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని అన్నారు. మంగళవారం నాగార్జున యూనివర్సిటీ వద్ద నిర్వహించిన జయహో బీసీ సభలో ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి 10సూత్రాలతో కూడిన బీసీ డిక్లరేషన్‌ను విడుదల చేశారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ డిక్లరేషన్‌లో ఉన్న అంశాలను వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ అంశాలను ఖచ్చితంగా అమలుచేస్తామని చెప్పారు.

### బీసీలు లేకపోతే నాగరికత లేదు

చంద్రబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "బీసీల్లో ఉన్న 153 కులాలు లేకపోతే నాగరికత లేదు. మీరు లేకపోతే సమాజహితం లేదు. ఈరోజు నాగరికతకు, మన సంస్కృతి సాంప్రదాయానికి చిహ్నం వెనుకబడిన వర్గాలే. రజకులు బట్టలు ఉతకపోతే మనం ఇంత బాగా కనపడము. అలాంటి రజకులకు ఇబ్బందులు ఉన్నాయి. వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుకుంటున్నారు. తప్పకుండా కేంద్రంపై ఒత్తిడి పెంచి సాధించే వరకు మీకు అండగా ఉంటాం. చెరువులు, దోబీ గాట్లపై మీకు హక్కులు ఉండేవి. ఇస్త్రీ పెట్టెలివ్వడం ఈ ప్రభుత్వం మానేసింది. దోబీ ఘాట్లకు 200 యూనిట్లు ఉచితంగా కరెంటు ఇస్తే...దాన్ని కూడా రద్దు చేశారు. యాదవులు బంజరు భూముల్లో పశువులను మేపుకొనడానికి 559 జీవోను ఇస్తే దానిని నేడు అమలు చేయడం లేదు. వడ్డెర కులస్తులు రాళ్లను కొట్టే వృత్తిగా పెట్టుకొని జీవితాలు సాగిస్తూ ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. ఎస్టీలుగా చేర్చాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. దీని కోసం మేము మద్దతుగా ఉంటాం. మత్స్యకారులకు నష్టం చేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవోను రద్దు చేస్తాం. చేనేత కార్మికులు ఇబ్బందుల్లో ఉన్నారు. వారు నేసే వస్త్రాలపైన జీఎస్టీ వేశారు...మన ప్రభుత్వం వచ్చాక జీఎస్టీ రద్దు చేస్తాం. ప్రతి కులానికి నిధులు కేటాయించి ఆర్థికంగా బలపరిచేందుకు బాధ్యత తీసుకుంటాం. ఈ సభలో ఉన్న ప్రతీ ఒక్కరు ఈ ప్రభుత్వ బాధితులే. అచ్చెన్నాయుడును 80 రోజులు జైల్లో పెట్టారు. ఎక్కడో హత్య జరిగితే కొల్లు రవీంద్రపై హత్యకేసు పెట్టి జైల్లో పెట్టారు. యనమల రామకృష్ణుడు, కళా వెంకట్రావు వంటి వారిపై కూడా కేసులు పెట్టారు. బీసీ నాయకుల అందరిపై కేసులు పెట్టారు. నేను, పవన్ కళ్యాణ్ కూడా బాధితులమే. 40 ఏళ్లలో ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూడలేదు. బీసీ నాయకత్వాన్ని పెంచిన పార్టీ టీడీపీ. బీసీ నాయకత్వంపైన గొడ్డలి వేటు వేసిన పార్టీ వైసీపీ.

### బీసీలను ఊచకోత కోసిన జగన్ రెడ్డి

బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రి గుమ్మనూరు జయరాంకు కారణం చెప్పకుండా ఎమ్మెల్యే స్థానం నుండి ఎంపీ స్థానానికి మార్చారు. అదే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన మంత్రి పెద్దిరెడ్డిని మార్చగలవా? వెనుకబడిన వర్గాల్ని ఊచకోతకు కోసినటు వంటి పల్నాడు నాయకులను మార్చగలిగే శక్తి మీకు ఉందా? 18 మంది బీసీ నాయకులను చంపారు.

చంద్రయ్యను చంపేముందు జై జగన్ అను నిన్ను వదలిపెడతామన్నారు...ప్రాణం పోయినా పర్వాలేదు, జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని ప్రాణాలొదిదాడు. ఇలాంటివి ఏ విధంగా మరచిపోగలం? నేను చంద్రయ్య పాడి మోశాను. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే టీడీపీ నాయకున్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి దారుణంగా చంపించాడు. ఆ ఎమ్మెల్యేకి సీటు ఎందుకిచ్చారు.? తిరుపతిలో ఒకాయనను పెద్ద ఎత్తున ఎర్రచందనం వ్యాపారం చేశాడు...అయన్ను తెచ్చి ఒంగోలు ఎంపీగా పెట్టారు. వీరప్పన్ మాదిరిగా ఈ భాస్కరన్ తయారయ్యాడు. రాష్ట్రంలో నలుగురు రెడ్లను పెట్టుకొని పెత్తందారీ వ్యవస్థతో రాష్ట్ర రాజకీయాలు చేసే మీరు, వెనుకబడిన వర్గాలను అణచివేసే మీరు సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఈ జగన్ మోహన్ రెడ్డికి లేదు.

సామాజిక న్యాయం కంటే సామాజిక ద్రోహం చేసిన వ్యక్తి ఈ జగన్. అందుకే వెనుకబడిన వర్గాల నాయకత్వాన్ని తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో అన్ని విధాలా వెనుకబడిన వర్గాల్ని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా పైకి తీసుకొస్తాం. బీసీలంటే జగన్ రెడ్డికి పల్లకీలు మోసే బోయీలని అనుకుంటు న్నాడు. కాదని నిరూపించాల్సిన అవసరం వచ్చింది. బీసీలు బ్యాక్ వర్డ్ క్లాస్ కాదు. బ్యాక్ బోన్ సొసైటి అని నిరూపించడానికే ఈ జయహో బీసీ. వైసీపీ అన్యాయాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని చంద్రబాబు అన్నారు.



# నాపై ఎన్ని కేసులున్నాయి?

**వివరాలు తెలపాలంటూ డీజీపీకి చంద్రబాబు లేఖ**

- నామినేషన్‌లో కేసుల వివరాలు పొందుపర్చాలి
- ప్రజాసమస్యలపై పోరాడుతున్న నాపై పలు అక్రమ కేసులు
- అన్ని పోలీసుస్టేసన్ల నుండి వ్యక్తిగతంగా సమాచార సేకరణ అసాధ్యం
- కుట్రలకు అవకాశం లేకుండా ముందుజాగ్రత్తగా లేఖ రాస్తున్నా

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలంటూ డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిని టీడీపీ అధినేత చంద్రబాబు కోరారు. నామినేషన్‌లో పొందుపరిచేందుకు తనపై నమోదైన కేసుల వివరాలు తెలిసి ఉండటం అవసరమన్నారు. అతి త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నందున తనపై నమోదు చేసిన అన్ని కేసుల వివరాలు తనకు అందజేయాలని కోరారు. ఈ మేరకు డీజీపీకి చంద్రబాబు మంగళవారం ఒక లేఖ రాశారు. 2019 తర్వాత వివిధ జిల్లాల్లో తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై అక్రమ కేసులు పెట్టారని... ఈ క్రమంలో 2019 నుంచి నమోదైన కేసుల

వివరాలు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

"కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే సమయంలో తనపై నమోదైన కేసుల వివరాలు అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. గత ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారు. సంబంధిత

ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో సమాచారం ఇవ్వలేదు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలి. ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నా. వ్యక్తిగతంగా నేను ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం పొందడం ఆచరణ సాధ్యం కాదు. అందుకే డీజీపీ



కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వండి" అని లేఖలో కోరారు.

డీజీపీతో పాటు అన్ని జిల్లాల ఎస్పీలు, ఏసీబీ, సీఐడీ విభాగాలకూ వేర్వేరుగా చంద్రబాబు లేఖలు పంపారు. రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వం కుట్రలు చేసే అవకాశం ఉందనే అనుమానంతో ముందుగానే లేఖ రాసి వివరాలు కోరినట్లు తెలిపారు. సమాచారం లేని కేసుల విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా డీజీపీకి లేఖ రాసినట్లు చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.

## జగన్ కంపెనీలు కళకళ...

# రాష్ట్ర ఖజానా దివాళా!

- అప్పుల్లో పీహెచ్‌డీ చేసిన సీఎం
- ఇక తాకట్టుకు మిగిలింది జనమే
- మీ బిడ్డనంటూ వస్తున్నాడు.. జర జాగ్రత్త
- రాష్ట్ర ప్రజలకు లోకేష్ హితవు

అమరావతి: మీ బిడ్డనంటూ జగన్ వస్తున్నాడు.. జర జాగ్రత్త ప్రజలారా.. అంటూ ఎక్స్ వేదికగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనాలను అప్రమత్తం చేశారు. 'జగన్ కంపెనీలు కళకళ... రాష్ట్ర ఖజానా దివాళా!' అని పేర్కొన్నారు. గత అయిదేళ్లుగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సొంత కంపెనీలన్నీ వేలకోట్ల లాభాలతో కళకళలాడుతుంటే... అడ్డగోలు అప్పులతో రాష్ట్ర ఖజానాను మాత్రం దివాళా తీయించారని నారా లోకేష్ అన్నారు. రాష్ట్రాన్ని జగన్ దోచుకుతింటున్న తీరును ఆయన వివరించారు. ఒక్కటంటే ఒక్క కొత్త కంపెనీ తెచ్చి యువతకు ఉద్యోగాలివ్వడం చేతగాని ముఖ్యమంత్రి... అప్పులు తేవడంలో మాత్రం పీహెచ్‌డీ చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రపరిపాలనా కేంద్రం



అయిన సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్... రాజాగా రాష్ట్రంలో ఖనిజ సంపదను తాకట్టుపెట్టి రూ.7వేల కోట్లు అప్పు తెచ్చారు. ఇప్పటికే మందుబాబులను తాకట్టుపెట్టి 33వేల కోట్లు అప్పు తెచ్చిన జగన్ జమానాలో ఇక మిగిలింది 5కోట్ల మంది జనం మాత్రమే. ఇప్పటికే తాను మీ బిడ్డనంటూ వేదికలపై ఊదరగొడుతున్న జగన్మోహన్‌రెడ్డి మాటల వెనుక అంతర్యాన్ని గుర్తించి రాబోయే 2 నెలలపాటు ఆయనతో జాగ్రత్తగా ఉండాలని రాష్ట్రప్రజలకు లోకేష్ సూచించారు.

# బీసీలంటే బలం, భరోసా

◆ ఉపకులాల ఆధారంగా నాయకత్వాన్ని తయారు చేస్తాం ◆ బీసీల వెన్నెముక విరిచిన జగన్‌రెడ్డి
◆ మంగళగిరిలో 53వేల మెజార్టీతో గెలుస్తా ◆ బీసీ జయహో సభలో నారా లోకేష్



అమరావతి, చైతన్యరథం: బీసీ అంటేనే ఒక భరోసా, బీసీ అంటేనే ఒక బాధ్యత, బీసీ అంటే ఒక భవిష్యత్ అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళవారం నాగార్జున యూనివర్శిటీ వద్ద జరిగిన బీసీ జయహో సభలో ఆయన మాట్లాడుతూ బీసీలు బలహీన వర్గాలు కాదు..బలమైన వర్గాలని చేసి చూపించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తర్వాత చంద్రబాబు పెద్దఎత్తున బీసీ సోదరులను ప్రోత్సహించారని, అందుకే ఎప్పుడూ లేని విధంగా ఇప్పుడు బీసీ సోదరులకు ఉప కులాల వారీగా సాధికార సమితులు ఏర్పాటు చేసి, వాటికి కన్వీనర్ లను కూడా నియమించామని చెప్పారు. ఉప కులాల వారీగా బీసీ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకునే లక్ష్యంతో సాధికార సమితిలు ఏర్పాటుచేశామన్నారు. ఉపకులాల వారీగా వచ్చే రోజుల్లో పెద్దఎత్తున యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో టీడీపీ ముందుకు వెళ్తోందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34శాతం రిజర్వేషన్ఇచ్చామని, బీసీల కోసం సబ్ ప్లాన్ ద్వారా రూ.36 వేల కోట్లు ఖర్చుపెట్టామని తెలిపారు. బీసీ కార్పొరేషన్ కు రూ.3వేల కోట్ల నిధులు కేటాయించి 4.20 లక్షల మంది బీసీ సోదరులను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చామన్నారు. ఆదరణ పథకం కింద వెయ్యి కోట్లు కేటాయించి పనిముట్లు అందించామన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, స్కిల్ డెవలప్‌మెంట్, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చి బీసీ విద్యార్థులకు విద్యను అందించామన్నారు. చేనేత సోదరులకు, మత్స్యకారులకు, కల్లుగీత కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇచ్చామన్నారు. ఆనాడు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలో బీసీ సోదరుల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని తీర్మానం చేశామన్నారు. లోకేష్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ " కానీ ఈ సైకో జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీ సోదరులను వెన్నుపోటు పొడిచారు. బీసీలు వెన్నెముక అంటూనే బీసీ సోదరుల వెన్నెముక విరగ్గొట్టారు. స్థానికసంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16వేల మంది బీసీలకు పదవులు దూరం చేశారు. 8వేల ఎకరాల బీసీ సోదరుల అసైన్డ్ భూములను వెనక్కు తీసుకున్న పార్టీ వైసీపీ. ఆదరణ పథకాన్ని రద్దు చేశారు. ఆనాడు ఆదరణ పథకం కింద పది శాతం డబ్బులు కడితే కనీసం ఆ డబ్బులు కూడా తిరిగి ఇచ్చే పరిస్థితి లేదు. బీసీ కార్పొరేషన్లలో నిధులు లేవు. 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేశామని గొప్పలు చెప్పుకుంటున్న వ్యక్తులు.. కార్పొరేషన్ ఛైర్మన్లకు కనీసం కుర్చీలు కూడా ఏర్పాటుచేయలేదు. 75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారు. మా మత్స్యకార సోదరులను మోసం చేసి జీవో 217 తీసుకువచ్చారు. ఆప్కాబ్ ను నిర్వీర్యం చేశారు. 300 మంది బీసీలను చంపేశారు. 26వేల మంది బీసీలపై దొంగ కేసులు పెట్టి జైలుకు పంపారు. యనమల రామకృష్ణుడు ఒక పెళ్లికి వెళితే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టారు. అయ్యన్నపాత్రుడుపై ఏకంగా రేప్ కేసు పెట్టారు. కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు పై అనేక కేసులు పెట్టారు. నంద్యాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రాజశేఖర్ ని నియమిస్తే.. ఆయనపైనా రెండు రోజుల క్రితం రౌడ్ షీట్ ఓపెన్ చేశారు. మీరు పెట్టే ఎఫ్ఐఆర్ లు మడిచి ఎక్కడ పెట్టుకుంటారో పెట్టుకోండి.. రెండు నెలల్లో మా ప్రభుత్వం వస్తుంది. రెడ్ బుక్ లో ఉన్న ప్రతి వ్యక్తిపై చర్యలు తీసుకుంటాం. వైసీపీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో చూస్తున్నాం. వైసీపీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వైకాపాలో బీసీలకు న్యాయం జరగట్లేదని చెప్పారు. పద్మశాలి వర్గానికి చెందిన ఆ పార్టీ ఎంపీ సంజీవ్ కుమార్ వైకాపాలో బీసీల గొంతు నొక్కేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే పార్థసారథికి కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇచ్చే పరిస్థితి లేదంటే బీసీలంటే ఎంత చిన్నచూపో మనం ఆలోచించాలి. తెలుగుదేశం పార్టీలో బీసీ సోదరులను ప్రోత్సహించాం. ఆనాడు ఆర్థిక మంత్రిగా యనమల, కేంద్రంలో ఎర్రన్నాయుడు రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. అనేక మంది బీసీ నాయకులను మంత్రులను చేశాం. టీటీడీ ఛైర్మన్, తుడా ఛైర్మన్ గా బీసీలను ప్రోత్సహించాం. ఈరోజు ఆ పదవుల్లో ఎవరు కూర్చొన్నారో మనం ఒక్కసారి చూడాలి. బీసీలకు జగన్ రెడ్డి ఇచ్చే గౌరవం ఎలాంటిదో వారిపై జరిగిన వరుసదాడులను బట్టి తెలుసుకోవచ్చు. పాదయాత్రలో బీసీ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకున్నా. ఆదరణ పథకం కింద రజక సోదరులకు వాషింగ్ మెషిన్లు ఇస్తే నేడు పక్కన పెట్టారు. కరెంట్ ఛార్జీల వల్ల వాటిని వినియోగించుకోలేని పరిస్థితి. కల్లుగీత కార్మికులకు పనిముట్లు ఇవ్వడం లేదు. ఏకంగా ఎక్సైజ్ అధికారులు వచ్చి ఇబ్బందులు పెడుతున్నారు. రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ వల్ల చెట్లు కొట్టేస్తున్నారు. చేనేతలకు ఆనాడు ఉచితంగా కరెంట్ అందజేశాం. సబ్సిడీ ద్వారా అనేక పరికరాలు అందజేశాం. 50శాతం సబ్సిడీతో మగ్గాలు, కలర్ సబ్సిడీ ఇచ్చాం. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవన్నీ రద్దు చేశారు. యాదవ సోదరులను ప్రోత్సహించేందుకు గొర్రెలు, మేకల కోసం డబ్బులు ఇచ్చాం. మినీ గోకులాలు కట్టాం, బంజరు భూములను కూడా ఇచ్చాం. ఈ రోజు గోపాలమిత్రలను మెడపట్టుకుని బయటకు గెంటేశారు.మత్స్యకార సోదరులకు గతంలో సబ్సిడీ ద్వారా వలలు అందజేశాం, బోట్లు ఇచ్చాం, ఐస్ బాక్స్ లు, మోపెడ్ లు అందజేశాం. నేడు వారిని కూడా మెడపట్టుకుని గెంటేశారు" అని అన్నారు.

## మంగళగిరి ప్రజలకు హామీలు

సభ వేదికపై మంగళగిరి ప్రజల తరపున చంద్రబాబునాయుడును లోకేష్ కొన్ని హామీలు అడిగారు. మొదటిది కొండ పోరంబోకు, ఫారెస్ట్ భూముల్లో, ఇరిగేషన్, ఎండోమెండ్, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా ప్రజలు ఇళ్లు కట్టుకొని మూడుతరాలుగా నివసిస్తున్నారు. రెగ్యులరైజ్ చేయాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న నిరుపేద కుటుంబాల కోసం 20వేల ఇళ్లు కట్టించాలన్నారు. పద్మశాలీలు అంటే చేనేతలు అనుకుంటాం. కానీ మంగళగిరిలో స్వర్ణకారులుగా ఉన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని కోరారు. మంగళగిరిలో తామొక పైలెట్ ప్రాజెక్టు చేపట్టామని, టాటా సంస్థతో ఒప్పందం చేసుకుని చేనేతల ఆదాయం రెట్టింపు చేశామని, ఆ కాన్సెప్ట్‌ను రాష్ట్రవ్యాప్తంగా తీసుకెళ్లాలని కోరారు. అమరావతి మాస్టర్ ప్లాన్ లో ఇక్కడి రైతుల భూములను యూ-1 జోన్ లో పెట్టడం జరిగిందని, దీనివల్ల కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారని, దానిని కూడా రద్దుచేయాలని కోరారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ లోకేష్ కోరిన హామీలన్నీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీనిచ్చారు.

## మంగళగిరిలో 53 వేల మెజార్టీతో గెలుస్తా

"2019లో నేను పోటీచేయాలనుకున్నప్పుడు చంద్రబాబునాయుడు నన్ను ఎక్కడ పోటీచేస్తారని అడిగారు. ఎప్పుడూ గెలవని నియోజకవర్గం ఇస్తే గెలిచి చూపిస్తానని మంగళగిరి తీసుకున్నా. 21 రోజుల ముందు మంగళగిరి అభ్యర్థిగా వచ్చా. స్వల్ప మెజార్టీతో ఓడిపోయాను. గత నాలుగేళ్ల 10 నెలలుగా మంగళగిరి నియోజకవర్గ ప్రజలను నమ్ముకుని ఎప్పుడూ లేనివిధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఏపీలో ఎక్కడా జరగని విధంగా 29 సంక్షేమ కార్యక్రమాలు మన నియోజకవర్గంలో చేశాం. నాకు అండగా నిలబడిన మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు నేను శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నా. చంద్రబాబు, పవనన్నకు ఒక్కటే హామీ ఇస్తున్నా. ఏ బాధ్యత అయితే నాపై పెట్టారో, మంగళగిరి అభ్యర్థిగా నాకు టికెట్ ప్రకటించారో వారి నమ్మకాన్ని నిలబెడతా. ఏ మెజార్టీతో అయితే నేను ఓడిపోయానో దాని పక్కన ఒక సున్నా పెట్టి 53వేల మెజార్టీతో గెలిచి ఈ సీటును మీకు అప్పగిస్తా. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలపై అనేక కేసులు పెట్టారు. యాదవ సామాజికవర్గానికి చెందిన మన నాయకుడిని చంపేశారు. రౌడీషీట్లు ఓపెన్ చేశారు. కరకట్ట కమల్ హాసన్ మళ్లీ వచ్చాడు. ప్రజలను మాయ చేయడానికి మళ్లీ వచ్చాడు. రెండు నెలల తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తాం. గత నాలుగేళ్ల 10 నెలలుగా మమ్మల్ని అణగదొక్కారు. ఇబ్బంది పెట్టారు. హామీలు నిలబెట్టుకోలేదు. నేను ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన మొదటి క్షణం నుంచే హామీలు నిలబెట్టుకుంటా" అని లోకేష్ అన్నారు.



# జగన్‌ను దించేస్తేనే బీసీలకు స్వేచ్ఛ

*టీడీపీతోనే రాజకీయ అవకాశాలు: అచ్చెన్నాయుడు*



టీడీపీ ఆవిర్భావంతోనే బీసీలకు రాజకీయ అవకాశాలు లభించాయని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నాగార్జున యూనివర్శిటీ సమీపంలో మంగళవారం జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టీడీపీ వెంటే బీసీలు ఉన్నారనే అక్కసుతోనే జగన్ కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. నన్ను 80 రోజులు జైల్లో పెట్టి వేధించారు, ఎటువంటి తప్పు చేయకపోయినా, పైసా అవినీతికి పాల్పడకపోయినా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. జగన్‌రెడ్డి విధ్వంసకర పాలన చేస్తూ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడు. బీసీల సంక్షేమం కోసం ఈ ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమం కూడా అమలు చేయలేదు. జగన్‌ను, అతని పార్టీని ఎంత త్వరగా బంగాళాఖాతంలో కలిపితే అంత త్వరగా బీసీలకు స్వేచ్ఛ లభిస్తుంది. జగన్ బీసీలకు వాక్ స్వాతంత్ర్యం కూడా లేకుండా చేశాడు. బీసీలకు అండగా ఉండేది చంద్రబాబునాయుడే.. వారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా స్పందించేవారు. బీసీలు గెలవాలంటే టీడీపీ-జనసేన కూటమి గెలవాలి. దుర్మార్గుడైన జగన్ దిగిపోవాలని బీసీలు సహా మొత్తం రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ వల్లే బీసీల ఎదుగుదల

*అండగా నిలబడ్డ చంద్రబాబు: యనమల*



తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు గుర్తింపు వచ్చిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీచైర్మన్ యనమల రామకృష్ణుడు అన్నారు. నాగార్జున యూనివర్శిటీ సమీపంలో మంగళవారం జరిగిన బీసీ డిక్లరేషన్ సభలో యనమల మాట్లాడుతూ నాడు అన్న ఎన్టీఆర్ దృఢసంకల్పంతో బీసీలకు సామాజిక న్యాయం చేశారని గుర్తు చేశారు. టీడీపీ రాకముందు బీసీలకు సంక్షేమ కార్యక్రమాలు ఉండేవి కావు. ఎన్టీఆర్ వచ్చిన తర్వాతనే బీసీలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. ఎన్టీఆర్ వచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయ అవకాశం ఇచ్చారు. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా పైకి వచ్చారంటే ఎన్టీఆరే కారణం. ఈ వేదికపై ఉన్న వారికి బీసీల సమస్యల పట్ల అవగాహన ఉంది. ఎన్టీఆర్, చంద్రబాబు బీసీలకు అండగా నిలబడ్డారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ బీసీ వర్గాలకు చేయాల్సింది చాలా ఉంది. నేడు రాజకీయాల్లో డబ్బు ప్రభావం ఎక్కువగా ఉంది. డబ్బులేని బీసీలు ఏ విధంగా రాజకీయాల్లో రాణిస్తారో దానికి సరైన పరిష్కారం రెండు పార్టీల అధ్యక్షులు కనుగొనాలి. జగన్ రెడ్డి రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నారు. దీంతో సమాజంలో వ్యత్యాసాలు పెరుగుతున్నాయి. దీనివల్ల బీసీలకు నష్టం ఎక్కువగా ఉంటుంది. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు ఉన్నాయి. బీసీలకు లేవు. బీసీలను పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనపై ఉంది. బీసీలకు అందించే సంక్షేమం తాత్కాలిక ఉపశమనమే. బీసీలను ఆర్థికపరంగా అభివృద్ధి చేసేందుకు దీర్ఘకాలిక వ్యూహాలు అమలుచేయాలి. రాష్ట్రాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్లే క్రమంలోనే బీసీలను కూడా ఉన్నత స్థితికి తీసుకెళ్లాలి. సహజ వనరులు ప్రజలకు చెందాలి. ఇంక్లూజివ్ ప్రాస్పెరిటీ గురించి మనం కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉంది. బీసీల డిక్లరేషన్ కార్యరూపం దాల్చి, అభివృద్ధిలో భాగస్వామ్యులుగా చేయాలి, ఈ క్రమంలో మా అందరి సహకారం మీకు ఉంటుందని యనమల చెప్పారు.

# చంద్రబాబుతోనే బీసీల అభివృద్ధి

**- పంచుమర్తి అనురాధ**



టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ బీసీల్లో ఏ కులస్థుడిని ఎడిగినా గుర్తొచ్చే ఏకైక నాయకుడు చంద్రబాబు అన్నారు. చేనేతలకు ప్రతి ఏటా రూ.250 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించింది చంద్రన్న. రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేసింది చంద్రన్న. 90,765 కార్మికులకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించింది చంద్రన్న. కార్పొరేషన్ ద్వారా రూ.2 లక్షల వరకు రుణాలు అందించింది చంద్రన్న. నూలు రంగులపై 20 శాతం నుంచి 40 శాతం సబ్సిడీని పెంచింది చంద్రన్న. చేనేత సహాయ నిధి, పొదుపు నిధి ఏర్పాటు చేసింది చంద్రన్న. మూలధనం కింద రూ.30 కోట్లు కేటాయించింది చంద్రన్న. మగ్గాలకు రాయితీల కోసం రూ.80 కోట్లు ఖర్చు చేసింది చంద్రన్న. లక్ష మంది చేనేతలకు రూ.2000 ఇచ్చింది చంద్రన్న అని అనురాధ అన్నారు.

# బీసీలను అందలమెక్కించిన ఎన్టీఆర్: రామ్మోహన్‌నాయుడు



టీడీపీ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రతి రోజు బీసీలు కష్టపడితేనే దేశం ముందుకు సాగుతుందన్నారు. బట్టలు ఉ భ్రపర్చాలన్నా, జుట్టు సరిచేయాలన్నా, గుడి తలుపులు తెరవాలన్నా బీసీలే. స్వాతంత్రం వచ్చాక బీసీలు ఎంతో మంది పల్లకీలు మోశారు. కానీ ఎన్టీఆర్ పార్టీ స్థాపించి బీసీలను పల్లకి ఎక్కించారు. బీసీలను చట్ట సభలకు పంపిన ఘనత ఎన్టీఆర్‌దే. 2014 నుంచి 2019 వరకు చంద్రబాబు నాయుడు వేల కోట్లతో బీసీలకు సంక్షేమ పథకాలు అందించారు. కార్పొరేషన్లు, ఆదరణ పనిముట్లు వంటి వాటితో బీసీలకు స్వయం ఉపాధి కల్పించారు. వైసీపీ పాలనలో అత్యధికంగా నష్టపోయింది బీసీలే. రూ. 74 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. రూ. 3700 కోట్లతో కార్పొరేషన్ల ద్వారా చంద్రబాబు బీసీలకు రుణాలిచ్చారు. జగన్ హయాంలో బీసీ కార్పొరేషన్లలకి టీ ఖర్చులకు కూడా డబ్బులు లేవు, అలాంటి కార్పొరేషన్లు ఉంటే ఎంత లేకపోతే ఎంత? బీసీలంతా జగన్ రెడ్డిని గద్దె దించేందుకు నడుం బిగించి పోరాటం చేయాలి. వైసీపీ హయాంలో లోక్‌సభ లో ప్యానెల్ స్పీకర్ మిథున్ రెడ్డి, రాజ్యసభలో విజయసాయిరెడ్డి. కానీ లోక్‌సభ స్పీకర్‌గా దళితుడు జీఎంసీ బాలయోగిని చేసిన ఘనత టీడీపీదే. బీసీ ముద్దు బిడ్డ ఎర్రన్నాయుడుని కేంద్ర మంత్రిగా చేసిన ఘనత కూడా టీడీపీదే. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేనను బీసీలు గెలిపించాలని రామ్మోహన్ నాయుడు పిలుపు ఇచ్చారు.

# నాయకులుగా తీర్చిదిద్దిన చంద్రబాబు

**-కళావెంకట్రావు**



టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కళావెంకట్రావు మాట్లాడుతూ బీసీ అనే పదానికి గుర్తింపు వచ్చింది తెలుగుదేశం పార్టీతోనే అన్నారు. ప్రతి బీసీని నాయకుడిగా తీర్చిదిద్దిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఉమ్మడి 13 జిల్లాల్లో ఎక్కడ బీసీలున్నారో గుర్తించి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేసిన వ్యక్తి చంద్రబాబు.

బీసీలకు రాజ్యాధికారం కోసం స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్ పెంచిన రిజర్వేషన్లు మరింత పెంచిన నాయకుడు చంద్రబాబు అని కళావెంకట్రావు కొనియాడారు.

# జగన్‌ను గద్దె దించితేనే భవిష్యత్

**- దువ్వారపు రామారావు**



టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ సంక్షేమం పుట్టింది, బీసీలు ఎదిగింది టీడీపీ లోనే అన్నారు. టీడీపీ హయాంలో బీసీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. చంద్రబాబు హయాంలో బీసీ సబ్ ప్లాన్ కింద రూ. 37 వేల కోట్లు ఖర్చు చేశారు. జగన్ స్థానిక సంస్థల రిజర్వేషన్లలో 24 శాతం కోత విధించి 16,800 రాజకీయ పదవులను బీసీలకు దూరం చేశారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా రేపోజు బీసీ డిక్లరేషన్ ప్రకటించడం బీసీల అదృష్టం. రాబోయే ఎన్నికల్లో టీడీపీ-జనసేనకు ఓటు వేసి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని రామారావు పిలుపు ఇచ్చారు.

## టీడీపీకి అండగా నిలవాలి: కాలవ



టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ టీడీపీకి బీసీలు అండగా నిలబడాలన్నారు. లెక్కలేనన్ని అరాచకాలు, అక్రమాలు చేసిన వైసీపీ పాలనకు పాడెకట్టాలి. జగన్ రెడ్డి మళ్లీ ఏపీకొచ్చే ఆలోచనే లేకుండా చిత్తు చిత్తుగా ఓడించాలి. జగన్‌రెడ్డి 56 కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి యువతకు స్వయం ఉపాధి లేకుండా చేశారు. బీసీల భవితకు సమాధి కట్టిన జగన్‌కి బీసీలు రాజకీయ సమాధి కట్టాలని కాలవ పిలుపు ఇచ్చారు.

## రాజకీయ ఎదుగుదల టీడీపీవల్లే

**- కూన రవికుమార్**



టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీనే అన్నారు. ఎన్టీఆర్ టీడీపీ ఏర్పాటు చేసిన తర్వాతనే బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా అధిక అవకాశాలొచ్చాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో టీడీపీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే.. జగన్ రెడ్డి 10శాతం కోత కోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవులను దూరం చేశాడు. చంద్రబాబు పాలనలో టీటీడీ, ఏపీఐఐసీ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ వంటి రాష్ట్ర స్థాయి సంస్థలకు చైర్మన్లుగా బీసీలను నియమిస్తే.. ప్రస్తుతం ఆ పదవుల్లో సొంత వారిని జగన్‌రెడ్డి నియమించుకున్నారు. సామాజికంగా బడుగు, బలహీన వర్గాలు ఎదిగినపుడే అసలైన స్వాతంత్ర్యమని చంద్రబాబు నమ్మారు. అన్న క్యాంటీన్లు పెట్టి పేద, బడుగు, బలహీన వర్గాల ఆకలి తీరిస్తే.. జగన్ రెడ్డి వాటిని రద్దు చేశాడు. చంద్రబాబు పెళ్లి కానుకలు, పండుగ కానుకలు అందిస్తే జగన్ రెడ్డి వాటిని రద్దు చేశాడని కూన దుయ్యబట్టారు.

## టీడీపీ హయాంలోనే ముఖ్యమైన పదవులు

**- కొనకళ్ల నారాయణ**



టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతే బీసీలకు రాజకీయాల్లో ముఖ్యమైన పదవులు లభించాయన్నారు. టీడీపీ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా కూడా బీసీలనే నియమించటం గర్వించదగ్గ విషయం. వైసీపీ పాలనలో బీసీలను లొంగదీసుకోవాలని ప్రయత్నించారు. బీసీలకు నిజమైన రాజ్యాధికారం ఇచ్చింది టీడీపీ. బీసీలకు నిధులు కేటాయించి ఉన్నత విద్యను అభ్యసించేందుకు సహకారం అందించింది టీడీపీ అధినేత చంద్రబాబు అని నారాయణ అన్నారు.

## టీడీపీ వచ్చాకే బీసీలకు గుర్తింపు

**- పితాని**



టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం తర్వాతే బీసీలకు రాజకీయ భవిష్యత్ వచ్చిందన్నారు. టీడీపీ ఏర్పడకముందు బీసీలు కులవృత్తినే నమ్ముకుని జీవించారు. బీసీలకు రాజకీయాల్లో అక్షరాలు నేర్పిన పార్టీ టీడీపీనే. పార్టీ ఏర్పడిన నాటినుంచి నేటి వరకు బీసీలు టీడీపీ అండగా నిలబడ్డారు. వైసీపీ మంత్రులు బీసీ డిక్లరేషన్ సభపై అవాకులు చెవాకులు పేలుతున్నారు. జగన్‌రెడ్డి 56 కార్పొరేషన్లు పెట్టానంటున్నాడు.. వాటికి ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? దీనికి సమాధానం చెప్పగలరా? టీడీపీ- జనసేన ప్రభుత్వం బలహీన వర్గాలకు అండగా ఉంటుందని పితాని స్పష్టం చేశారు.

# శాసించే స్థాయికి బీసీలను తీసుకెళ్తాం

- బీసీల ఐక్యతతోనే వైసీపీ భూతాన్ని తరిమి కొట్టగలం
- వైసీపీ పాలనలో బీసీలకు రక్షణ కరవైంది
- ఎస్సీ, ఎస్టీల మాదిరే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం అవసరం
- జయహో బీసీ సభలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

అమరావతి, చైతన్యరథం: 'భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు వెన్నెముక బీసీ కులాలే. బీసీ కులాలు లేని సమాజాన్ని మనం ఊహించుకోలేము. జనాభాలో అత్యధిక శాతం ఉండి కూడా బీసీల ప్రాణ రక్షణకు చట్టాలు చేసుకునే పరిస్థితి దాపురించింది అంటే దానికి కారణం బీసీల్లోని అనైక్యత. బీసీలు ఐక్యతతో ఉంటే ఏ వైసీపీ భూతానికీ భయపడాల్సిన అవసరం లేదు. ఐక్యంగా ఉంటేనే ఆ భూతాన్ని ఎదుర్కోగలం' అని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సంఖ్యా బలం ఉండే బీసీ కులాలే కాదు... అల్పసంఖ్యాక బీసీ కులాలు కూడా అభివృద్ధి చెందాలని, శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని స్పష్టం చేశారు. బీసీల సమగ్రాభివృద్ధి, సంరక్షణ కోసం బీసీ డిక్లరేషన్‌ను జనసేన- తెలుగుదేశం కూటమి విడుదల చేసింది. ఇందు కోసం మంగళగిరిలో 'జయహో బీసీ' బహిరంగ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే బీసీల పొట్టకొట్టారు. కృత్రిమ ఇసుక కొరత సృష్టించి 30 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశారు. దాదాపు 30 మంది కార్మికుల బలవన్మరణాలకు కారకుడయ్యారు. అందరికీ చెందాల్సిన ఇసుక, క్వారీలను ఒక కంపెనీకి కట్టబెట్టి కోట్లు కొల్లగొట్టారు.

**వైసీపీ బీసీ గర్జన హామీలు ఏమయ్యాయి?**

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఏలూరులో బీసీ గర్జన పేరుతో సభ నిర్వహించి చాలా హామీలు ఇచ్చారు. బీసీల సంక్షేమానికి ప్రతి ఏటా రూ. 15 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ. 75వేల కోట్లు కేటాయిస్తామని చెప్పారు... దాన్ని నెరవేర్చలేకపోయారు. బీసీలకు ఆర్థికంగా చేయూత అందించడానికి ఆర్భాటంగా 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. అవి వైసీపీ నాయకుల రాజకీయ పునరావాసానికే పరిమితమయ్యాయి తప్ప... లక్ష్యసాధనలో ఒక్క అడుగు కూడా వేయలేకపోయాయి. నిధులు, విధులు లేవు. వైఎస్ఆర్ చేయూత పథకంలో అనేక కారణాలు చూపించి అర్హులను తొలగిస్తున్నారు. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. దాని ఊసే లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో దాదాపు 26వేల మంది బీసీలపై అక్రమ కేసులు బనాయించారు. 300 మందిని హత్య చేశారు. అచ్చెన్నాయుడు లాంటి నాయకులను జైలుకు పంపించారు. గుంటూరు జిల్లాలో తన అక్కను ఏడిపిస్తుంటే అడ్డుకున్నాడని అమరనాథ్ గౌడ్ అనే పదో తరగతి చదివే బాలుడిని పెట్రోల్ పోసి తగలబెట్టారు. ఇవన్నీ చూస్తుంటే ఎస్సీ, ఎస్టీల మాదిరి బీసీలకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం అవసరమనే భావన కలుగుతోంది.

**బీసీలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా చేస్తాం**

రామ్ మనోహర్ లోహియా సిద్ధాంతాలకు ఆకర్షితుడైన వాడిగా చెబుతున్నాను.. బీసీలకు సమగ్రాభివృద్ధి, సాధికారిత అవసరం. దేవాలయాల ఆచార వ్యవహారాల్లోనూ కుల వృత్తులు చేసే వారిని



అనుసంధానం చేస్తాం. వడ్డెర కులస్తులకు క్వారీల్లో హక్కులు కల్పిస్తాం. క్వారీల బ్లాస్టింగుల్లో చనిపోయిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటాం. ప్రతి 30 కిలోమీటర్లకు జెట్టీలు నిర్మించి మత్స్యకారుల వలసలు నిరోధిస్తాం. మత్స్యకార పిల్లలకు ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు నిర్మిస్తాం. మత్స్యకారులను ఆర్థికంగా దెబ్బకొట్టాలని వైసీపీ తీసుకొచ్చిన జీవో నెం.217ను చించేశాం. బీసీ యువత కుల వృత్తులపై ఆధారపడి బతికే పరిస్థితి లేనందున వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## జగన్ పతనానికి బీసీ డిక్లరేషన్ నాంది: కొల్లు



బీసీ డిక్లరేషనే వైసీపీ పతనానికి నాంది అని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు. జయహో బీసీ సభకు అధ్యక్షత వహించిన కొల్లు మాట్లాడుతూ బీసీలకు అధికారం ఇచ్చిందే టీడీపీ అని గుర్తు చేశారు. బీసీ సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత తెదేపాదే అన్నారు. జగన్ పాలనలో బీసీలకు తీరని అన్యాయమే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను అణగదొక్కే చర్యలకు పాల్పడటమే కాకుండా, ప్రశ్నించిన బీసీలపై జగన్ హత్యాకాండ సాగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలపై దాడులు, అక్రమ కేసులతో వేధింపులకు గురి చేశారన్నారు. ఎవరి బలంతో జగన్ విజయం సాధించాడో, అదే బీసీలు జగన్ పతనానికి నాందీవాచకం పలకాలని పిలుపునిచ్చారు. బీసీల్లోని ఉపకులాలతో సాధికార కమిటీలు ఏర్పాటు చేసి, బీసీల ఇంటింటికెళ్లి సలహాలు, సూచనలు తీసుకుని, బీసీ పెద్దల సహకారంతో మూడేళ్లు కృషి చేసి 'డిక్లరేషన్' రూపొందిచామని వివరిస్తూ, జగన్ పతనానికి బీసీలే నాందిపలకాలని కొల్లు పిలుపునిచ్చారు.

## అరాచక పాలకుడిని తరిమేద్దాం

**- నిమ్మల కిష్టప్ప**



టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ బీసీలంటే రాయలసీమను గుర్తుచేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ వచ్చిన తర్వాత బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. రాయలసీమలో బీసీలకు ఆ రోజుల్లో ఆర్థిక బలం ఉండేది కాదు, అంగబలముండేది కాదు అంతా ఫ్యాక్షనిజమే ఉండేది. బీసీలందరం ఈ స్థాయికి ఎదిగామంటే దానికి కారణం టీడీపీనే. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకుని, అరాచకపాలనను తరిమేద్దామని కిష్టప్ప పిలుపు ఇచ్చారు.

## బీసీల హక్కులు కాలరాసిన జగన్

**- గుంటుపల్లి**



నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీల హక్కులను కాలరాసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అన్నారు. వందలాది మంది బీసీలను హత్య చేసిన నరరూప రాక్షసుడు జగన్ రెడ్డి. రాబోయే ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వానికి సమాధి కట్టేందుకు బీసీలు సిద్ధం. టీడీపీ-జనసేన ప్రభుత్వానికి నాయీ బ్రాహ్మణులు మంగళవాయిద్యాలతో స్వాగతం పలుకుతారు. వైసీపీ ప్రభుత్వానికి చావుమేళం కూడా మేమే మోగిస్తామని నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## బీసీలకు, వైసీపీకి మధ్య పోటీ

**- బీదా రవిచంద్ర**



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్రయాదవ్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి నాలుగేళ్ల 10నెలల కాలంలో బలహీనవర్గాలపై అనేక అక్రమాలు,దోపిడీలు,హత్యలు జరిగాయని విమర్శించారు.వైసీపీలో ఉన్న బీసీ మంత్రుల్లారా..ఉమ్మడి 13జిల్లాల్లో ఒక్క బీసీ భవనమైనా ఎందుకు కట్టలేదు? కార్పొరేషన్ ఛైర్మన్లకు సీఎంజగన్‌తో ఒక్క ఫోటో తీసుకొనే పరిస్థితి లేదు. 54 మంది కార్పొరేషన్ ఛైర్మన్లలో ఒక్కరిని కూడా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కలవలేదు. తెలుగుదేశం అంటే బీసీ.బీసీ అంటే తెలుగుదేశం. ఈ ఎన్నికల్లో బలహీన వర్గాలకు వైసీపీకి మధ్య పోటీ అని బీద అన్నారు.

## బీసీల వెన్ను విరుస్తున్న వైసీపీ: గౌతు శిరీష



టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతుశిరీష మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాతే బీసీలు అభివృద్ధి చెందారన్నారు.టీడీపీకి బీసీలు వెన్నుముక. వైసీపీ పాలనలో బీసీల వెన్ను విరుస్తున్నారు. బీసీల సమస్యల గురించి పోరాటం చేసే ఒక్క నాయకుడైనా వైసీపీలో ఉన్నాడా? నందం సుబ్బయ్య నుంచి డాక్టర్ సుధాకర్ వరకు వందలాదిమందిని వైసీపీ నాయకులు ఊచకోత కోశారు. వైసీపీలో పేరుకు పదవులు బీసీలకు ఇచ్చినా అధికారం మాత్రం రెడ్లదే. ఆరుగురు రెడ్లు అధికారం చెలాయిస్తున్నారు. మత్స్యకార మంత్రి ఒక్క మత్స్యకారుడికి కూడా నష్టపరిహారం ఇవ్వలేకపోయాడు. బీసీలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి అధికారంలోకి రావాలి. ప్రతి ఒక్క బీసీ 100 మందితో టీడీపీకి ఓటు వేయించేలా పనిచేయాలని శిరీష పిలుపు ఇచ్చారు.

## బీసీల ద్రోహి జగన్‌రెడ్డి: పోతిన మహేష్



జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి బీసీల ద్రోహి అని మండి పడ్డారు. నా బీసీ, నా బీసీ అని మాట్లాడటానికి జగన్‌రెడ్డికి ఏం అర్హత ఉంది.రాష్ట్రంలోని బీసీలంతా టీడీపీ, జనసేనతోనే ఉన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో బీసీల కోసం ఒక్క కొత్త పథకమైనా ప్రవేశపెట్టారా?ఆదరణ, పెళ్లికానుక, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు ఎందుకు రద్దు చేశాడో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో 10 శాతం కోత పెట్టిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి. బీసీలను టీడీపీ-జనసేన సొంత బిడ్డల్లా చూస్తుంటే వైసీపీ సవతి ప్రేమ చూపిస్తోంది. బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన ద్రోహి జగన్‌రెడ్డి. తన కూతుళ్లే విదేశాల్లో చదువుకోవాలనే స్వార్థంతో బీసీలకు విదేశీ విద్య పథకాన్ని రద్దు చేశాడు. బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలని పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారు. ఎంపీ పదవి కోసం ఆర్.కృష్ణయ్య... బీసీల ఆత్మ గౌరవాన్ని, భవిష్యత్‌ను జగన్‌రెడ్డి దగ్గర తాకట్టు పెట్టాడని మహేష్ విమర్శించారు.

## జగన్‌ను తరిమికొట్టాలి: బోనబోయిన



జనసేన నేత బోనబోయిన శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ ఐదేళ్లుగా బీసీలను అన్ని రంగాల్లో అణగదొక్కారని విమర్శించారు. నేడు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కరువై బీసీలు పక్క రాష్ట్రాలకు వలసబాట పట్టారు. బీసీలంతా ఏకమై జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి. రాబోయేది టీడీపీ-జనసేన ప్రభుత్వమే. జగన్ రెడ్డి ప్రభుత్వానికి పాడె కట్టాలన్నా కూడా దాన్ని తయారుచేసేది బీసీ సోదరులే అని శ్రీనివాస యాదవ్ అన్నారు.

## లోకేష్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- చిల్లపల్లి శ్రీనివాసరావు**



మంగళగిరి జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో ఉత్తుత్తి కార్పొరేషన్లు, ఉత్తుత్తి పదవులు తప్ప బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. శాసించే స్థాయిలో ఉన్న బీసీలు వైసీపీ దుష్ట పాలన వల్ల యాచించే స్థాయికి దిగజారారు. మంగళగిరిలో లోకేష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి, అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని చిల్లపల్లి అన్నారు.

## వైసీపీలో బీసీలకు విలువ లేదు

**- వంశీకృష్ణ యాదవ్**



జనసేన విశాఖ జిల్లా నాయకుడు, ఎమ్మెల్సీ చెల్లుబోయిన వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ వైసీపీలో బీసీలకు విలువ లేదు, అందుకే బీసీ నేతలు ఆ పార్టీని వీడుతున్నారన్నారు. బీసీ మంత్రుల్ని జగన్‌రెడ్డి డమ్మీలుగా చేశారు. 56 కార్పొరేషన్లు అన్నారు... ఒక్క రూపాయి నిధులిచ్చారా? బీసీలకు పూర్వ వైభవం రావాలంటే వైసీపీని బంగాళఖాతంలో కలిపి టీడీపీ, జనసేనను గెలిపించాలని వంశీకృష్ణ పిలుపు ఇచ్చారు.



# జయహో బీసీ సభ హైలైట్స్

టీడీపీ-జనసేన కలిసి మంగళగిరిలో నిర్వహించిన బీసీ జయహో సభకు రెండు పార్టీలనుంచీ బీసీలు పోటెత్తారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా మిట్టమధ్యాహ్నం నుంచే సభా ప్రాంగణానికి హాజరయ్యారు.

దాదాపు మూడున్నర గంటలపాటు సభ ఏకధాటిగా సాగింది. అంతసేపూ బీసీలు అదే ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ నేతల ఉపన్యాసాలన్నీ సావధానంగా ఆలకించారు. యువత పెద్ద సంఖ్యలో హాజరవ్వగా... మధ్య మధ్యలో నేతల ప్రసంగాలకు ద్యాన్సులు చేస్తూ కేరింతలు కొట్టారు. సభ ఆరంభంలోనే బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలె విగ్రహానికి పూలమాలలు వేసి చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఆయన సేవలను స్మరించుకున్నారు.

సభా వేదికపైకి లోకేష్ వచ్చినప్పుడు పెద్ద పెట్టున సభికులంతా హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అందరూ నిలబడి లోకేష్‌కు స్వాగతం పలికారు. మహిళాలైతే తమ చీరకొంగులను గాల్లో తిప్పుతూ ఆనందాన్ని ప్రదర్శించటం ఆకట్టుకుంది.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఒకేసారి వేదికపైకి రావడంతో, సభా ప్రాంగణమంతా కేరింతలు, ఈలలతో దద్దరిల్లింది. అటు టీడీపీ కార్యకర్తలు, ఇటు జనసేన కార్యకర్తలు ఇనుమడించిన ఉత్సాహంతో రెండు పార్టీల జెండాలను గాల్లో ఊపుతూ ఉత్సాహం ప్రదర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ, జనసేన జెండాలను ఒకరి చేతుల్లోంచి మరొకరి చేతుల్లోకి మార్చుకొని రెపరెపలాడించారు. తర్వాత వారిద్దరూ షేక్‌హ్యాండ్‌తో సమైక్యతా సంకేతాన్నిచ్చారు. అంతసేపూ సభికుల నుండి పెద్దఎత్తున చప్పట్లు వినిపించాయి.

సభా వేదికపైన ఉన్న టీడీపీ-జనసేన నేతల మధ్యనే కాక... సభ క్రింద ఉన్న రెండు పార్టీల నేతలు, కార్యకర్తల మధ్య కూడా స్నేహ పూరిత సుహృద్భావ వాతావరణం స్పష్టంగా కనిపించింది.

చంద్రబాబు మాట్లాడదానికి వచ్చినప్పుడు సభికులంతా సీఎం... సీఎం అంటూ పెద్దఎత్తున నినాదాలిచ్చారు.

చంద్రబాబు బీసీ డిక్లరేషన్ చదువుతున్నప్పుడు ప్రతి అంశానికీ సభికుల నుంచి పెద్దఎత్తున స్పందన వచ్చింది. డిక్లరేషన్‌లోని అంశాలు తమ ఆకాంక్షలను నేరవేర్చేట్లుగా ఉన్నాయన్నట్లుగా చప్పట్లతో డిక్లరేషన్‌కు స్వాగతం పలికారు.

పవన్ కళ్యాణ్ ప్రసంగిస్తూ బీసీల్లోని ఒక్కొక్క కులాన్ని గురించి మాట్లాడుతున్నప్పుడు ముఖ్యంగా వడ్డెర్ల గురించి ప్రస్తావించినప్పుడు సభికుల నుండి పెద్దఎత్తున స్పందన వచ్చింది.

టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు ప్రసంగానికి సభికులు ముగ్ధులైపోయారు. సమాజంలో బీసీల ప్రాధాన్యతను వివరిస్తూ పుట్టుక నుంచి గిట్టేవరకూ బీసీ కులాల ప్రాముఖ్యతను ఆయన వివరిస్తుంటే సభికులు ఈలలు, చప్పట్లతో హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.















# ఆరోగ్యశ్రీనీ వదలని వైసీపీ అవినీతి పందికొక్కులు

- రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యంపై జగన్‌రెడ్డివి ఆర్భాటపు మాటలే
- ప్రభుత్వం కేటాయిస్తున్న వేలకోట్ల నిధులు ఏమవుతున్నాయి
- సిబ్బంది, పరికరాలు లేక కునారిల్లుతున్న జిల్లా ఆసుపత్రులు
- సిగ్గులేకుండా జగనన్న సురక్ష, విలేజ్ హెల్త్‌క్లినిక్‌లంటూ గొప్పలు
- ధ్వజమెత్తిన టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

అమరావతి(చైతన్యరథం):శవాలపై చిల్లర ఏరుకున్న తీరుగా జగన్‌రెడ్డి సర్కార్ ప్రజారోగ్యాన్ని కూడా అవినీతి వనరుగా మార్చుకుందని టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ విమర్శించారు. రాష్ట్ర వైద్యరంగాన్ని తాకట్టు పెట్టి డబ్బులు దండుకునే దుస్థితికి దిగజారిందని, ముఖ్యమంత్రి డబ్బాలు కొట్టుకుంటున్న ఆరోగ్యశ్రీ పథకం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నీ పతనావస్థకు చేరాయన్నారు. వైద్యరంగానికి తమ ప్రభుత్వం రూ.58 వేల కోట్లు కేటాయించిందని జగన్‌రెడ్డి గొప్పలు చెబుతున్నాడు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిరంజీలు.. దూది కూడా లేక సిబ్బంది ప్రజలకు వైద్యం అందించలేక చేతులెత్తేస్తుంటే ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏమయ్యాయి, ఎటుపోయాయి? ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రతిరోగికి భోజనానికి రోజుకి రూ.100లు మాత్రమే ఖర్చు పెడుతున్న ప్రభుత్వం ఆ సొమ్ముతో పేదవాడికి మంచి పౌష్టికాహారం ఎలా లభిస్తుందో చెప్పాలని సప్తగిరి ప్రసాద్ నిలదీశారు.



### అధ్వాన్నంగా జిల్లా ఆసుపత్రులు

జిల్లా కేంద్రాల్లో ఉండే ప్రధాన ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, వసతులు, పరికరాలు లేవు. పేరుకే జిల్లా ఆసుపత్రులు తప్ప వాటిలో కనీస వసతులు కూడా లేవు. తగినంత మంది వైద్యులు, వైద్య సిబ్బంది లేరు. సీటీ స్కాన్, ఎమ్ఆర్ఐ, రేడియాలజీ వంటి పరీక్షలు అందుబాటులో లేవు.రూ.1000 నుంచి రూ.25లక్షల వరకు పేదలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందిస్తున్నామనే ముఖ్యమంత్రి మాటలు పచ్చిఅబద్ధాలు. ముఖ్యమంత్రికి నిజంగా దమ్ముంటే ఏ ఆసుపత్రిలో పేదలకు రూ.25లక్షల విలువైన వైద్యసేవలు అందాయో నిరూపించాలని సప్తగిరి ప్రసాద్ సవాల్ చేశారు.

### ఆరోగ్యశ్రీ నిధుల్ని వైసీపీ పందికొక్కులు తినేశాయి

ఆరోగ్యశ్రీ కింద పేదలకు అందాల్సిన డబ్బుని కూడా జగన్‌రెడ్డి.. వైసీపీ వాళ్లు పందికొక్కుల్లా తినేశారు. నకిలీ రోగుల్ని సృష్టించి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులతో కుమ్మక్కై ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా కోట్ల రూపాయల సొమ్ము స్వాహా చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రి ఒక్కసారి కూడా స్పందించలేదు. జగన్ రెడ్డి సిగ్గులేకుండా జగనన్న సురక్ష.. విలేజ్ హెల్త్ క్లినిక్ అని గొప్పలు చెప్పుకుంటున్నాడు. మందులు, వైద్యులు లేకుండా హెల్త్ క్లినిక్‌లు ఎందుకు? జగనన్న ఆరోగ్యసురక్ష పథకం కింద పేదలకు రూ.500ల రవాణా ఖర్చులు చెల్లిస్తున్నట్టు జీవోలిచ్చి మరీ ప్రచారం చేసుకున్నారు. ఎక్కడా పేదలకు రూపాయి ఇచ్చింది లేదని సప్తగిరి ప్రసాద్ విమర్శించారు.

### బిల్లులు చెల్లించలేని దుస్థితి

ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు డబ్బులు చెల్లించలేని దుస్థితిలో ఉన్న జగన్‌రెడ్డి, అదే పథకంతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నట్టు చెప్పడం వారిని వంచించడం కాదా? ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యసేవలు అందించడం లేదని నెట్‌వర్క్ ఆసుపత్రులు బోర్డులు పెట్టి, పేద రోగుల్ని బయటకు పంపిన దాఖలాలు అనేకం. టీడీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ ప్రభుత్వంలో వైద్య సేవలు అందించిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లు, సంచార చికిత్స వాహనాలు, 108 అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ వాహనాలు, ఫీడర్ అంబులెన్స్‌లు, బాలసురక్ష వాహనాలు, బేసిక్ లైఫ్ సపోర్ట్ వాహనాలు నేడు ఎందుకు కనిపించడం లేదో, తాను ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన 108 వాహనాలు ఏమయ్యాయో ముఖ్యమంత్రి చెప్పాలి. ద్విచక్రవాహనాలపై రోగుల్ని.. మృతదేహాల్ని తరలించిన ఘటనలు జగన్‌రెడ్డికి కనిపించలేదా? 108, 104 వాహనాల కోసం రూ.341కోట్లకు పైగా ఖర్చు పెట్టినట్టు చెప్పిన జగన్‌రెడ్డి.. ఆ వాహనాల పరిస్థితి ఏమిటో చెప్పాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

ఎన్టీఆర్ వైద్యసేవ కింద టీడీపీ ప్రభుత్వం కోటి20 లక్షల మందికి వివిధరకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేయించింది. 14లక్షల మంది మహిళలకు మాస్టర్ చెకప్ పేరుతో వివిధరకాల వైద్యపరీక్షలు ఉచితంగా అందించింది. సీఎంఆర్ఎఫ్ కింద 10,500కోట్ల నగదు సాయం చేసింది. ఇలాంటివేవీ జగన్ ప్రభుత్వంలో లేవు. ఆఖరికి ప్రభుత్వ ఆసుపత్రులకు మందులు సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు, రోగులకు భోజనం అందించేవారికి కూడా బిల్లులు చెల్లించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం వచ్చింది.

ప్రపంచ ఆరోగ్యచరిత్రలోనే సంచలనంగా పేరొందిన ప్రాణదానం ట్రస్ట్‌ను చంద్రబాబు ప్రారంభించారు. తిరుపతి స్విమ్స్ సూపర్ స్పెషాలటీ ఆసుపత్రిలో ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే. తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి టీడీపీ హయాంలో దేశంలో 29వ స్థానంలో నిలిస్తే, జగన్ హయాంలో 151స్థానానికి దిగజారింది. 4 ఏళ్ల 10నెలల జగన్ పాలనలో పేదలకు ఎక్కడా నాణ్యమైన వైద్యం అందడం లేదని ప్రసాద్ తేల్చిచెప్పారు.

# బాబాయ్‌ని చంపిందెవరు జగన్‌రెడ్డీ..

- ఇప్పటికైనా సమాధానం చెప్పు
- హంతకులను రక్షిస్తున్నది జగన్‌రెడ్డేనని సామాన్యుడికీ అర్థమయింది
- ప్రజలముందు దోషిగా జగన్‌రెడ్డి
- టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా విమర్శలు

అమరావతి: బాబాయ్ హత్యకేసుని ఛేదించి అసలు నిందితుల్ని శిక్షించలేని అసమర్థుడిగా జగన్ ప్రజల ముందు దోషిగా నిలబడ్డాడని టీడీపీ అధికారప్రతినిధి నాగుల్ మీరా అన్నారు. తన తండ్రిని చంపిన వారిని శిక్షించడం కోసం న్యాయపోరాటం చేస్తున్న డాక్టర్ సునీత, ఆమె కుటుంబంపై తన సోషల్ మీడియా బ్యాచ్‌తో నీతిమాలిన ప్రచారం చేయించడం జగన్‌రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి దారుణంగా హత్యకు గురైనప్పుడు ఆ వార్త తెలిసిన వెంటనే మృతుడి ఇంటికి చేరుకుంది ఎంపీ అవి నాష్‌రెడ్డి, అతడి తండ్రి భాస్కర్ రెడ్డే. ఘటనా స్థలానికి వారు చేరుకున్నాకే మృతదేహానికి కట్లు కట్టించి రక్తపు మరకలు శుభ్రం చేయించి, హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఎంపీ విజయసాయిరెడ్డి సహా అందరూ.. గొడ్డలి పోట్లను కప్పిపుచ్చి గుండెపోటుతో చనిపోయాడని నమ్మించే యత్నం చేశారు.వారు అనాడు అలా ఎందుకు చేశారో.. ఎవరి ఆదేశాలతో చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి. వివేకా మరణవార్త తెలిసిన తరువాత కూడా హైదరాబాద్ నుంచి నింపాదిగా కడపకు చేరుకున్న జగన్‌రెడ్డి అప్పుడు మీడియా ముందుకొచ్చి తన బాబాయ్‌ను నాడు అధికారంలో ఉన్న చంద్రబాబే చంపించాడని పచ్చి అబద్ధాలాడాడు. మీడియా ఎదుట మొసలి కన్నీరు కార్చి నటించాడు. వివేకా హత్యోదంతంపై ఆనాడు సీబీఐ విచారణ డిమాండ్ చేసిన జగన్ రెడ్డి..తీరా ముఖ్యమంత్రి అయ్యాక కేసు విచారణకు అడ్డుతగిలి, నిందితులకు అండగా నిలిచాడని నాగుల్‌మీరా విమర్శించారు.



### సమాధానం చెప్పాలి

వివేకా హత్యకేసు గురించి మాట్లాడే సునీత, ప్రతిపక్షనేతలపై, కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి లాంటి వాళ్లపై ఎదురుదాడి చేయడం కాదు.. వారు అడిగే ప్రశ్నలకు జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. వివేకాను చంపడం కోసం సుపారీగా రూ.40కోట్లు ఎవరిచ్చారు,ఆ సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందో ముఖ్యమంత్రి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. వివేకా హత్యకేసు విచారణను సీబీఐకి అప్పగించాలన్న జగన్‌రెడ్డి.. తర్వాత కోర్టులో వేసిన పిటిషన్ ఎందుకు వెనక్కి తీసుకున్నాడు? సీబీఐ వాళ్లు అవినాశ్ రెడ్డిని అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నిస్తే పోలీసులతో రక్షణ కల్పించింది జగన్ కాదా? సీబీఐ అధికారులపై పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించింది నిజం కాదా? వివేకా హత్యలో అవినాశ్‌రెడ్డి పాత్ర ఉందని సీబీఐ తేల్చినా జగన్ తన తమ్ముడిని కాపాడుకోవడానికి ఢిల్లీ పెద్దల చుట్టూ తిరిగింది నిజంకాదా? బాబాయ్‌ను చంపిన వారిని జగన్‌రెడ్డే కాపాడుతున్నాడని సామాన్య ప్రజలకు సైతం అర్థమయింది. జగన్‌రెడ్డికి ఏమాత్రం మంచి, మానవత్వం ఉన్నా బాబాయ్‌ని చంపిన దోషుల్ని కాపాడే ప్రయత్నాలు ఇకనైనా విరమించుకోవాలని నాగుల్‌మీరా హితవు పలికారు.

### ప్రజల ప్రాణాలకు రక్షణ ఉండదు

రాష్ట్రాన్ని నేరాలు, ఘోరాలకు కేంద్రంగా మార్చిన జగన్‌రెడ్డికి మరలా ఓటేస్తే ప్రజల ప్రాణాలు గాల్లో దీపాలవుతాయి. రాష్ట్రంలో ఏ వర్గానికి రక్షణ ఉండదు. ఫ్యాక్షన్ భావజాలమున్న వ్యక్తికి మరలా ఓటేస్తే ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేసినట్టే. జగన్ తన పార్టీ అభ్యర్థుల్ని మార్చే పనిలో ఉంటే... జనం ఆయన్ని మార్చే పనిలో ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన జగన్‌రెడ్డి.. రాష్ట్ర ఖజానాను, ప్రకృతి వనరుల్ని కొల్లగొట్టి తన కుటుంబానికి, బినామీలకు దోచిపెట్టాడని నాగుల్‌మీరా ధ్వజమెత్తారు.

### తరిమికొట్టడానికి జనం సిద్ధం: అంగర

మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌రావు మాట్లాడుతూ జగన్‌రెడ్డి దేనికి సిద్ధమో సమాధానం చెప్పాలన్నారు. బంధువుల్ని హత్యచేయడానికా,రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడానికా, తల్లిని, చెల్లిని అవసరానికి వాడుకొని దూరం పెట్టడానికా, కల్తీ మద్యం అమ్మకాలతో వేలకోట్లు దోచుకోవడానికా, ఇసుకదోపిడీకి పాల్పడటానికా, రాష్ట్రాన్ని గంజాయిప్రదేశ్‌గా మార్చడానికా, రైతు ఆత్మ హత్యల్లో రాష్ట్రాన్ని తొలిస్థానంలోకి తీసుకురావడానికా, బీసీలను అణగదొక్కడానికా, ఎస్సీలపై అమానుషాలకు పాల్పడ టానికా, హత్యలు, దోపిడీలకు పాల్పడే వైసీపీనేతల్ని కాపాడటానికా, జనసేన-టీడీపీని విడగొట్టడానికా... దేనికి సిద్ధం జగన్‌రెడ్డి? ప్రజలు మాత్రం జగన్‌ను, అతడి



పార్టీని తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్ కాదు సిద్ధం.. ప్రజలు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని రామ్మోహన్‌రావు అన్నారు.



## విధ్వంసం - విద్రోహమే

# జగనాసురుడి అజెండా

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ పాలనలో గిరిజన జీవితాలు అగమ్యగోచర పరిస్థితుల్లోకి నెట్టివేయబడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలవుతోందని టీడీపీ నాయకులు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ధ్వజమెత్తారు. విధ్వంసం - విద్రోహమే జగనాసురుడి అజెండా అని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ద్రోహాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందన్నారు. గిరిజన హక్కులను కాలరాస్తూ.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ.. జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడు. ఐటీడీఏ ప్రాంత గిరిజనులతో భర్తీ చేయాల్సిన 517 టీచర్ ఉద్యోగాలను జనరల్ కేటగిరికి చేర్చి ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు తీవ్ర అన్యాయం చేయాలని చూశారని జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. గిరిజనులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఆ ఉద్యోగాలు తిరిగి ఏజెన్సీ ప్రాంత గిరిజనులతో భర్తీ చేయాలని ఆదేశించడంతో వైకాపా ప్రభుత్వం ఖంగుతిందన్నారు. ప్రతిసారి పాలన ఎలా చేయాలో కోర్టులు చెప్పాలా అని ప్రభుత్వ న్యాయవాదిని ఉద్దేశించి హకోర్టు వ్యాఖ్యానించినా వారికి సిగ్గు రావడం లేదన్నారు. హైకోర్టు జోక్యం చేసుకోకుంటే ఐటీడీఏ ప్రాంత గిరిజనులకు న్యాయం జరిగేదా? అని ప్రశ్నించారు. గిరిజనులు న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## టూకీగా..

### ఎంపీ టికెట్ కోసమే వివేకాను హతమార్చారు: దస్తగిరి

కడప: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే వివేకాను దారుణంగా హత్య చేశారని చెప్పారు. కడప ఎంపీ టికెట్ కోసమే వివేకాను హతమార్చారని తెలిపారు. కడపలో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ వివేకాను హత్య చేయించిన వాళ్లే తనపై బురదజల్లుతున్నారని విమర్శించారు. కడప జైల్లో ఉన్నప్పుడు డాక్టర్ చైతన్యరెడ్డి తనను ప్రలోభాలకు గురిచేశాడని చెప్పారు. ఆ సమయంలో జైల్లోని సీసీ ఫుటేజీని బయటకు తీయాలని డిమాండ్ చేశారు. జైల్లో సీసీ కెమెరాలు పని చేసేలా చూసే బాధ్యత జైలు అధికారులదే అని చెప్పారు. కడప జైల్లో ప్రలోభాలపై జిల్లా ఎస్పీ, సీబీఐ ఎస్పీలకు లేఖ రాశానని తెలిపారు. తనను చైతన్య ప్రలోభాలకు గురిచేయడంపై మీడియాలను ఆశ్రయించాలని తన భార్యకు చెప్పానని అన్నారు.జైలు అధికారులు కూడా తనను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నం చేశారని చెప్పారు. పులివెందుల కౌన్సిలర్ రాజశేఖర్‌రెడ్డి కూడా తన భార్యను బెదిరించారని మండిపడ్డారు.

### పెచ్చమీరిన పోలీసుల అకృత్యాలు: రఘురామ

ఢిల్లీ: ఈనెల 15వ తేదీలోపు ఎన్నికల షెడ్యూల్ రాబోతున్నట్లుగా తెలిసిందని ఎంపీ రఘురామ కృష్ణరాజు అన్నారు. ప్రజలు ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారని చెప్పారు. మంగళవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల అకృత్యాలు పెరిగిపోయాయన్నారు. పోలీసుల దాడులను ప్రజలుతట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందని చెప్పారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతో ప్రతిపక్ష నేతల ఇళ్లపై పోలీసులు చాలా దాడులుచేశారని అన్నారు. పోలీసులు ప్రజలకు రక్షణగా ఉండాలి కానీ వైసీపీ నేతలకు కొమ్ము కాసేలా ఉండకూడదని చెప్పారు. పోలీసులు ఎవరికైతే మద్దతుగా ఉంటున్నారో ఆ నేతలు రాబోయే ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోతారని హెచ్చరించారు. పోలీసులు భక్షక భటులుగా మారి ప్రజలను భయాభ్రాంతులకు గురిచేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఏపీలో త్వరగా ఎన్నికల కోడ్ వస్తే బాగుంటుందని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు.పోలీసులు ఇప్పటికైనా ప్రజలకు రక్షణగా ఉండాలని ఎంపీ రఘురామ సూచించారు.

### జగన్ గెలిచేది లేదు, ప్రమాణ స్వీకారానికి వచ్చేది లేదు: గంటా

విశాఖపట్నం: జగన్‌రెడ్డి గెలిచేది లేదు.. ప్రమాణ స్వీకారానికి వచ్చేది లేదని టీడీపీ సీనియర్ నాయకుడు,మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ఈ సారి ఎన్నికల్లో గెలిచి విశాఖ నుంచి సీఎంగా ప్రమాణస్వీకారం చేస్తానని,ఇక్కడే ఉంటానని జగన్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎక్స్ (ట్విటర్) వేదికగా స్పందించారు. అదిగో వస్తా.. ఇదిగో వస్తానని చెబుతూ ఐదేళ్లు కాలం వెళ్లదీశారన్నారు. 'నెలలో వస్తా.. సంక్రాంతికి వస్తా.. ఉగాదికి వస్తా..' అంటూ ఐదేళ్ళ అంకం ముగిసిపోయిందని ఎద్దేవా చేశారు. 'మీరు రేపు గెలిచేది లేదు.. ప్రమాణస్వీకారానికి వచ్చేది లేదని' అంటూ గంటా జోస్యం చెప్పారు. సిటీ ఆఫ్ డెస్టినీ'గా ఉన్న విశాఖను సీఎం జగన్.. 'సిటీ ఆఫ్ డేంజర్'గా మార్చేశారని దుయ్యబట్టారు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే విశాఖను రాజధాని పేరిట రణరంగ క్షేత్రంగా మార్చారని మండిపడ్డారు. అలాగే వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామనే సంగతి ఎన్నికలకు ఒకనెల ముందు గుర్తుకొచ్చిందా? జగన్మోహన్‌రెడ్డి?అని ప్రశ్నించారు. ఇక మీరు రాకముందు వరకు విశాఖ నగరం అభివృద్ధిలో దూసుకెళ్ళిందని. మీరొచ్చాకే అభివృద్ధి కుంటుబడిందనేది జగమెరిగిన సత్యం అని గంటా పేర్కొన్నారు.విశాఖలో ఉన్న పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేసి, ఇప్పుడేమో విశాఖలో ఉద్యోగాలు కల్పిస్తామని ఊదరకొడుతున్నారని ధ్వజమెత్తారు.

# ప్రత్తిపాటి శరత్‌పై కేసు పూర్తి బోగస్

- అవెక్సా కంపెనీ ట్యాక్స్ క్లెయిమ్ కేంద్రం పరిశీలిస్తోంది
- ఈ విషయంపై కేసు పెట్టే అధికారం రాష్ట్రానికి లేదు
- అవెక్సా వల్ల సీఆర్‌డీఏకు ఎటువంటి నష్టం జరగలేదని అధికారులే తేల్చారు
- ఈ కేసు కేవలం రాజకీయ కక్షతో కూడినదే
- వాస్తవాలను వెల్లడించిన తెదేపా నేత దేవినేని



అమరావతి: టీడీపీ నేతలను భయభ్రాంతులకు గురిచేసి, కక్షసాధింపులకు పాల్పడి రాబోయే ఎన్నికల్లో పోటీచేయకుండా అడ్డుకోవడానికే జగన్‌రెడ్డి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాని విషయాలను పట్టుకొని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌పై అక్రమ కేసులు పెట్టించి, జైలుకు పంపారని విరుచుకుపడ్డారు. ప్రత్యేకంగా ఏపీఎస్ డీఆర్ఐ అనే విభాగాన్ని ఏర్పాటుచేసి,తనకు ముఖ్యులైన రాజేశ్వర్‌రెడ్డి, సీతారామిరెడ్డి అనే ఇద్దరు అధికారుల్ని అడ్డుపెట్టుకొని మరీ ప్రతిపక్ష టీడీపీ నాయకులపై జగన్‌రెడ్డి కక్షసాధింపులకు పాల్పడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్‌రెడ్డి, ఆయన కార్యదర్శి ధనుంజయరెడ్డికి తోడు, ఇంతకుముందు ఐపీఎస్ అధికారి రఘురామిరెడ్డి ఉంటే, ఇప్పుడు డీఆర్ఐ అధికారులు రాజేశ్వర్‌రెడ్డి, సీతారామిరెడ్డి తోడయ్యారు. వీళ్లంతా కలిసి ప్రత్తిపాటి పుల్లారావు కుటుంబాన్ని రోడ్డుకు ఈడ్చాలని చూస్తున్నారు. గత 58 నెలలుగా ఇదే జగన్ రెడ్డి ఎంతోమంది టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టించినా, తన చేతిలోని వ్యవస్థలతో వారిని ఇబ్బందులకు గురిచేసినా ఎక్కడా వెనకడుగు వేయలేదు. న్యాయస్థానాల్లో పోరాడి విజయం సాధించారని దేవినేని గుర్తు చేశారు.

### డీఆర్ఐకి సంబంధం లేని కేసు

అవెక్సా అనే కంపెనీలో కొందరు కుటుంబసభ్యులు డైరెక్టర్లుగా ఉండి, ఎన్నో ఏళ్ల నుంచి 20 సంవత్సరాలకు పైగా వివిధ రాష్ట్రాల్లో నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారు. 2023-24లో దేశవ్యాప్తంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్స్ నమోదులో జరిగిన రూ.18వేలకోట్ల అవకతవకలపై కేంద్రప్రభుత్వ సంస్థ డీజీజీఐ (డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటిలిజెన్స్) దర్యాప్తు జరిపింది. అవెక్సా కంపెనీ రూ.8కోట్ల ట్యాక్స్ మినహాయింపు కోరితే, ఆ సంస్థకు డీజీజీఐ నుండి నోటీసులు అందాయి. దానిపై సంస్థ తరుపున ఎండీగా ఉన్న జోగేశ్వరరావు విచారణకు హాజరై వివరణ ఇచ్చారు. తర్వాత కేంద్ర దర్యాప్తు సంస్థ డీజీజీఐ నుంచి స్పందన రాలేదు. ఆ విషయం కేంద్ర దర్యాప్తు సంస్థ పరిశీలనలో ఉండగానే, సంబంధంలేని కేసులో డీఆర్ఐని రంగంలోకి దింపి అవెక్సా కంపెనీ ఏదో తప్పు చేసినట్టు నోటీసులు ఇచ్చేసి, ఎఫ్ఐఆర్ నమోదుచేశారు.రాజేశ్వర్‌రెడ్డి, సీతారామిరెడ్డిలను అడ్డుపెట్టు కొని జగన్‌రెడ్డి వ్యవహారం నడిపాడు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులు జతపరిచి, అవెక్సా కంపెనీకి ప్రభుత్వం తరుపున నోటీసులు పంపారు. అంతకంటే ముందు అవెక్సా సంస్థ రూ.45 కోట్లకు అక్రమ బిల్లులు తీసుకుందని రాజేశ్వర్ రెడ్డి స్వయంగా ఏపీసీఆర్‌డీఏకి లేఖరాశాడు. మరోపక్క అవెక్సా నిర్మాణ సంస్థతో ఎలాంటి ఒప్పందం లేదని స్వయంగా సీఆర్డీఏ అధికారులే తేల్చారు. ప్రభుత్వం అవెక్సా కంపెనీపై చేసిన అరోపణలు నిరాధారమని ఈ ఏడాది ఫిబ్రవరి 22న ముగ్గురు చీఫ్ ఇంజనీర్లు ఇచ్చిన రిపోర్టులో పేర్కొన్నారు. ఇంత స్పష్టంగా ఎక్కడా అవెక్సా సంస్థ ప్రమే యం లేదని తేలినా, జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నాడు. ఫిబ్రవరి 22న ఏపీఎస్ డీఆర్ఐ అధికారి సీతారామిరెడ్డి ఫిర్యాదు చేయగా, 25న శరత్‌ను అరెస్ట్ చేశారు. కొడుకును జైల్లో పెడితే తండ్రి బాధపడతాడనే సైకో లక్షణం... అదే జగన్‌రెడ్డి నైజం.డిసెంబర్ 2019లోశరత్ అవెక్సా సంస్థకు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితుడై, కేవలం మూడు నెలలే ఆ స్థానంలో ఉన్నాడు. వాస్తవానికి అవెక్సా సంస్థ ఎండీ జోగేశ్వరరావు జీఎస్టీ చెల్లింపుల వ్యవహారాలు సహా తమసంస్థ కార్యకలాపాలకు సంబంధించిన అంశాల కు తానే బాధ్యుడినని డీజీజీఐకి చెప్పాడు. కానీ ఆయన వాదనను ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని దేవినేని తెలిపారు.

### తప్పుడు కేసులతో వేధింపులు

దీనికంటే ముందు నెల్లూరులో మాజీమంత్రి నారాయణ విద్యాసంస్థలు.. కార్యాలయాలపై కూడా జగన్ రెడ్డి దాడులు చేయించాడు. వాటిలో పనిచేసే సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేశారు. నారాయణ టీడీపీలో ఉన్నాడని, ఈ విధంగా జగన్ రెడ్డి ఆయనపై.. ఆయన కుటుంబసభ్యులపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడు. నెల్లూరులో టీడీపీనేతలే లక్ష్యంగా జగన్ చేయిస్తున్న దాడులు, చేతిలోని వ్యవస్థలతో పెట్టిస్తున్న తప్పుడు కేసులతో నెల్లూరుజిల్లాలో వైసీపీకి డిపాజిట్లు కూడా రాకుండా పోతాయి. నారాయణ... పుల్లారావుల మాదిరే ఇంకా 20మంది టీడీపీ ప్రధాననాయకుల్ని తప్పుడు కేసులతో వేధించాలనే ఆలోచనలో జగన్‌రెడ్డి ఉన్నాడని దేవినేని ఆరోపించారు.

### అధికారమదంతో తప్పుల మీద తప్పులు

విశాఖలో గతంలో జరిగిన సదస్సులో రూ.13లక్షల కోట్ల ఒప్పందాలు చేసుకున్నట్టు జగన్ రెడ్డి డబ్బాలు కొట్టుకున్నాడు. ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. మరలా విశాఖపట్నంలో పారిశ్రామికరంగ ప్రగతిపై సమీక్ష పేరుతో హడావుడి చేస్తున్నాడు. ఇప్పటికైనా జగన్ రెడ్డిని నమ్ముకొని ఎన్నికలబరిలో దిగే వైసీపీ నేతలు.. తప్పుడు కేసులు, కక్షసాధింపుల్లో భాగస్వాములు అవుతున్న అధికారులు ఆలోచించుకోవాలి. జగన్ 151 సీట్ల అధికారమదంతో తప్పుల మీద తప్పులుచేశాడు. జగన్ కు సహకరించి, తప్పుచేసిన అధికారులు చట్టం ముందు దోషులుగా నిలబడక తప్పదు. న్యాయస్థానాల్లో శరత్‌కు న్యాయం జరుగుతుంది. అమరావతి రైతుల్ని, 5కోట్ల ప్రజల్ని జగన్ బారి నుంచి కాపాడింది ఆ న్యాయస్థానాలే. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని 160 అడుగుల గోతిలో పాతిపెడతారని దేవినేని స్పష్టం చేశారు.

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త**

### సాధికార బలగం... బీసీ డిక్లరేషన్ కంటే మిన్నగా మేలు చేస్తున్న సీఎం జగన్

- సాక్షి వార్త

**నిప్పులాంటి నిజం**

*జనాభాలో సగానికిపైగా ఉన్న బలహీన వర్గాల అభివృద్ధి, అభ్యున్నతికి టీడీపీ అండగా నిలిచింది. పార్టీకి వెన్ను దన్నుగా నిలిచే బీసీలను వెన్నుతట్టి ప్రోత్సహించింది. విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ ప్రాధాన్యం కల్పించి తోడుగా నడిచింది. బీసీ జనగణన చేయాలని చట్టసభల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి జనాభా ప్రాతిపదికగా బడ్జెట్ కేటాయించాలని కేంద్రానికి పంపించింది. అలాంటి పరిస్థితుల నుంచి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీల జీవితాలను ఛిన్నాభిన్నం చేశారు. టీడీపీ చేసిన తీర్మానాన్ని తుంగలో తొక్కి, మరోసారి తీర్మానం పేరుతో బీసీలను మోసం చేశారు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి, కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి బీసీలను దగా చేశారు.*

- రూ.75వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించిన బీసీల ద్రోహి జగన్ రెడ్డి.
- స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్, చంద్రన్న ఇచ్చిన రిజర్వేషన్లను 34% నుండి 24%కి కుదించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులు దూరం చేశారు.
- బీసీల నుండి 8 వేల ఎకరాల అసైన్డ్ భూముల్ని బలవంతంగా లాక్కున్నారు.
- విదేశీ విద్య, స్టడీ సర్కిల్స్, స్కిల్‌డెవలప్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి విద్యా పథకాలు, ఆదరణ లాంటి ఆర్థికాభివృద్ధి పథకాలు సహా 30 బీసీ పథకాలు రద్దు చేశారు.
- 26 మంది బీసీల హత్య, 750 మందిపై తప్పుడు కేసులు, 2500 మందిపై దాడులకు పాల్పడ్డారు.
- 56 కార్పొరేషన్లు పెట్టినా రూపాయి కూడా ఖర్చు చేయకుండా కార్పొరేషన్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు.
- 13బీసీ భవనాలు,1187 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు నిలిపి వేసిన బీసీ ద్రోహి జగన్‌రెడ్డి.
- బీసీ పారిశ్రామిక వేత్త జింకా వెంకటనరసయ్యను హత్య చేసి, యన బైరైటీస్ గనిని దురాక్రమణ చేసిన తర్వాతే వై.ఎస్.కుటుంబ వైభోగం ప్రారంభమైంది.
- 16 యూనివర్శిటీ వైస్ ఛాన్సులర్లలో 10 మంది సీఎం సొంత సామాజిక వర్గం వారితో నింపుకున్నారు. చంద్రన్న ప్రభుత్వం 16లో 9 వైస్ ఛాన్సులర్లుగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇవ్వడమైంది.
- ఏపీఐఐసీ, టీటీడీ, ఆర్టీసీ వంటి రాష్ట్ర స్థాయిలో ప్రముఖ సంస్థలకు ఛైర్మన్లుగా చంద్రన్న హయాంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉంటే.. ఇప్పుడు అన్నింటినీ సొంత వారితో నింపుకున్నారు.



- కొద్ది మంది బీసీలకు పదవులిచ్చి వారికి వ్యక్తిగతంగా లబ్ది చేకూర్చి, బీసీ సామాజికవర్గాల్లోని సుమారు 2.41 కోట్ల మందిని నిలువు దోపిడీ చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గాన్నంతా అణచివేస్తున్నారు.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# వైసీపీకి వైట్‌వాష్!

వైసీపీలో అస్థిరత రాజ్యమేలుతోంది. గెలుపు గుర్రాలు అనుకున్నవాళ్లే పార్టీనుంచి బయటకు దౌడుతీస్తుంటే, సహనాన్ని కోల్పోతున్న నాయకత్వం మేకపోతు గాంభీర్యాన్నే ఇంకా ప్రదర్శిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ ఇమేజ్ గ్రాఫ్ పూర్తిగా దెబ్బతినడంతో.. పార్టీనుంచి బరిలోకి దిగాల్సిన అభ్యర్థులు సైతం పక్కచూపులు చూస్తున్నట్టే కనిపిస్తోంది. ఇప్పటికే చాలామంది కీలక నేతలు పార్టీకి దణ్ణంపెట్టి బయటపడటంతో -పార్టీ వాషవుటైనట్టే కనిపిస్తుందని ద్వితీయశ్రేణి వర్గాలే వ్యాఖ్యానిస్తున్నాయి. అరుగురు ఎంపీలు, పదిమందికి పైగా ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు వైకాపాను వీడారు. టికెట్లపై నమ్మకంలేని వాళ్లు పార్టీకి దూరంగా ఉంటున్నారు. అధికారపక్షం నుంచి పోటీ చేయడానికి ఉవ్విళ్లూరాల్సిన పరిస్థితి నుంచి సిట్టింగులే టికెట్లు వద్దనుకునే వాతావరణం వైసీపీలో కనిపిస్తోంది. పార్టీలో ఎవరుంటారో? ఎవరు పోతారో అర్థంగాని పరిస్థితిని ఎదుర్కొంటోంది అధిష్ఠానం. పార్టీ పెద్దలు తీసుకున్న నిర్ణయాలు రివర్స్ కొట్టడం, వీరవిధేయులే పార్టీకి శాపనార్థాలు పెట్టి వెళ్లిపోతున్న ఉదంతాలతో ఫ్యాన్ రెక్కలు ముక్కలైనట్టేనన్న వాతావరణం కనిపిస్తోంది. ఇప్పటి వరకు 9 జాబితాలు విడుదల చేసినా, మార్చిన జాబితానే మళ్లీ మళ్లీ మార్చడంలాంటి చర్యలు -వైసీపీలో నెలకొన్న అస్థిరతకు అద్దం పడుతోంది. రాత్రికి రాత్రే మార్పులతో జాబితాలను వెలువరిస్తుంటే.. అభ్యర్థుల్లో అభద్రతాభావం వేళ్లూనుకుంటోంది. ఎవరు ఎమ్మెల్యే అభ్యర్థులు? ఎవరు సమన్వయకర్తలు? ఎవరి స్థానాల్లోకి ఎవరు మారతారు? మిగిలనవాళ్లు ఏమవుతారు? లాంటి సవాలక్ష ప్రశ్నలకు సరైన సమాధానాలు దొరకక.. ఎవరి వెనుక వెళ్లాలో అర్థంగాని అయోమయాన్నీ వైకాపా శ్రేణులు ఎదుర్కొంటున్నాయి. దీంతో -రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లో వైసీపీని వీడి వేలాదిమంది కార్యకర్తలు టీడీపీ కండువా కప్పుకుంటున్న ఉదంతాలు రోజురోజుకూ ఎక్కువవుతున్నాయి. వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు, వివిధ పార్టీ విభాగాల నేతలు, సర్పంచ్‌లు, ఎంపీపీలు, ఎంపీటీసీలు తెలుగుదేశంలో చేరిపోతున్నారు. 175కి 175 గెలుస్తామని పార్టీ పెద్దల ప్రకటనలు మేకపోతు గాంభీర్యమే తప్ప, దిగువశ్రేణి క్యాడరంతా తెలుగుదేశం గెలుపు దాదాపు ఖాయమన్న నిర్ణయానికి వచ్చేసింది.

వైకాపాను వీడి తెలుగుదేశం వైపు వస్తున్న నాయకులు, శ్రేణులతో తెదేపా శిబిరంలో హడావుడి కనిపిస్తోంది. పార్టీవీడి వస్తామంటూ సంకేతాలిస్తున్న వైసీపీ నేతల విషయంలో తెదేపా ఆచితూచి అడుగులేస్తోంది. తెలుగుదేశం విధివిధానాలకు కట్టుబడి, రాజకీయ, ప్రజాసేవకు కంకణబద్ధులయ్యే సమర్థత కలిగిన నాయకులకే చోటుంటుందని తెదేపా అధినేత చంద్రబాబు పదేపదే ప్రకటిస్తున్నా.. వైసీపీనుంచి నేతలు క్యూ కడుతూనే ఉన్నారు. పార్టీలో చేరికల కొరకు తేదీలు నిర్ణయించాల్సిన పరిస్థితి వచ్చిందంటే.. ఖాళీ అవుతున్న వైసీపీ శిబిరం దుస్థితికి అద్దంపట్టేదే. మరోపక్క ఎవరెవరిని ఏయే స్థానాల్లో బరిలోకి దింపాలనే దానిపై వైసీపీ అధిష్ఠానం కూడా తేల్చుకోలేని పరిస్థితిలో పడింది. ప్రకటిస్తున్న జాబితాలు, చివరిక్షణంలో మార్పులు, తెదేపా-జనసేన పెను తుఫానులో తమ అభ్యర్థి తట్టుకుని నిలబడగలడా? అన్న సందేహాలూ.. మార్చిన జాబితాలనే మళ్లీ మార్చడాలూ, క్యాడర్‌లో నెలకొంటున్న గందరగోళం.. -వెరసి అధిష్ఠానాన్ని కొత్త సమస్యలు ముప్పిరిగొంటున్నాయి. ఓటమి భయంతో అభ్యర్థులను 'తార్‌మార్ తక్కెరమార్' చేస్తున్నా.. ఫలతంపై ఎటూపాలుపోని పరిస్థితిలోనేవుంది వైసీపీ. కళ్లముందే ఖాళీ అవుతోన్న పార్టీని కాపాడటమెలాగో తెలియక తలలు పట్టుకొంటున్నారు వైకాపా పెద్దలు. పొరపాటైందని, తప్పకుండా ప్రాధాన్యమిస్తామని నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నా బయటపడే నేతలు వినకపోవడంతో వైసీపీ అధిష్ఠానికి దిక్కుతోచడం లేదు. పుండుమీద కారం చల్లినట్టు -జగన్ పెంచిపోషించిన పార్టీ సమాంతర సైన్యం 'వాలంటీర్లూ' చెల్లాచెదురవుతున్న కథనాలు మొదలయ్యాయి.

ఇదిలావుంటే, తాజాగా కార్మిక మంత్రి గుమ్మనూరు జయరాం వైసీపీని వీడటం -ఆ పార్టీకి పెద్ద షాక్. వైకాపా ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్యే, మంత్రి పదవులకీ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తెదేపా అధ్వర్యంలో నిర్వహిస్తున్న 'జయహో బీసీ' సభలో చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. జగన్ విధానాలతో విసుగుచెంది పార్టీ వీడుతున్నానన్నది గుమ్మనూరు మాట. 'తాడేపల్లికి ఇద్దరు పూజారులు. జగన్ అక్కడ శిలాశిల్పం మాదిరి. పూజారులు సజ్జల, ధనుంజయ్ చెప్పిందే అతనికి వేదం' అంటూ పార్టీనుంచి బయటికొస్తూ ఓ బాంబు పేల్చారు గుమ్మనూరు. ఆయన మాటలను కాస్త లోతుగా పరిశీలిస్తే.. గుమ్మనూరు మాదిరే నలిగిపోతున్న వారి సంఖ్య తక్కువేమీ లేదు. పరిస్థితినిబట్టి, అనుకూలతను బట్టి ఆ నేతలూ వైసీపీ గడపదాటే వాతావరణమే కనిపిస్తోంది. కోడ్ కూయకముందే -కక్కలేక మింగలేని పరిస్థితిని ఎదుర్కొంటోంది జగన్ పార్టీ!

## మాటకు మాట



**వచ్చే ఎన్నికల అనంతరం**
**వైజాగ్‌నుంచే పాలన సాగిస్తా: వైఎస్ జగన్**



కా.మే: అంత రిస్కొద్దులేబ్బా.. రాష్ట్రం వదిలేసి రెస్ట్ తీస్కో

**జ.మో.రె: ఈసారి వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం చేస్తా..**

కా.మే: అదిగో, మళ్లీ అదే మాటా! రాష్ట్రం వేసారిపోయింది. ఏసారీ నీకు ఛాన్సివ్వర్లే, వెళ్లు.

**జ.మో.రె: వైజాగ్ నగరం అభివృద్ధి చెందుతోంది.**

కా.మే: తమరి విధ్వంసం లేకపోతే, ఎవరెంత ఎదిగేది. ఏం చేస్తాం, మా చావుకు 'ఒక్క ఛాన్స్' తీసుకున్నాం..

**జ.మో.రె: అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటా.**

కా.మే: అంత సాహసం వద్దులే బాసూ. నిన్ను దింపేయడానికి జనం ఎప్పటినుంచో కట్టుబడివున్నారు.

**జ.మో.రె: వచ్చే ఎన్నికల అనంతరం వైజాగ్ నుంచి పాలన సాగిస్తా.**

కా.మే: ఆశకు హద్దుండాలి. జనం అధికారమివ్వాలిగా..

**జ.మో.రె: ఉత్పత్తి రంగంలో దేశంలోనే ఏపీ మెరుగ్గా ఉంది.**

కా.మే: ఔను. దిగమింగిన భూములు, తెగ తాగించిన మందుబుడ్డీలు, విరగతవ్విన సైకతపాతాలు, దోచేసిన రాళ్లూ రప్పలు.. ఇదేగా తమరి 'ఉత్పత్తి'రంగం. యస్, తమరే ఫస్ట్!

## తూచ్.. విశాఖ హామీలను మర్చిపోండి

# పాలన.. పగటికలలే!

- మళ్లీ గెలిచాక చూస్తానన్న ముఖ్యమంత్రి
- మళ్లీ గెలుపు, విశాఖ పాలన అన్నీ భ్రమలే
- ఓట్ల కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టడమే
- జగన్ డ్రామాపై భగ్గుమన్న అచ్చెన్నాయుడు

*విశాఖకు ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నానంటూ హైడ్రామా నడిపించిన జగన్‌రెడ్డి -ఎన్నికల ముందు తూచ్ చెప్పేశాడు. వచ్చే ఎన్నికల్లో గెలిచాకే విశాఖ వస్తానంటూ కొత్త డ్రామాకు తెరలేపుతున్నాడు. నవ్యాంధ్రకు అమరావతే రాజధాని అంటూ బహిరంగంగా మద్దతిచ్చింది జగన్. అనంతర పరిణామాల్లో గద్దెనెక్కి -మూడుముక్కలాటకు తెరతీసిందీ జగన్. విశాఖే పాలనా రాజధాని అంటూ ప్రాంతాల మధ్య చిచ్చులు పెట్టటానికి కుట్ర పన్నిందీ జగన్. విశాఖకు ఇదిగో అదిగో వస్తున్నానంటూ కాలయాపన చేసిందీ జగన్. చివరకు వచ్చే ఎన్నికల్లో గెలిచాకే వస్తానని, విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తానని, విశాఖ నుంచే పాలన సాగిస్తానంటూ పగటి కలల ప్రకటనలు గుప్పిస్తున్నాడు. నయవంచకుడి మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్రం లేదు. ఎన్నికలు ఎప్పుడొస్తాయా, ఎప్పుడు జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొడదామా? అని విశాఖవాసులే కాదు, యావత్ రాష్ట్ర ప్రజలే 'సిద్ధం'గా ఉన్నారు.*

**-తెదేపా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు**

వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాకే వస్తానంటూ -విశాఖ డ్రామాకు జగన్ మంగళవారం తెరిదించడంపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు భగ్గుమన్నారు. జగన్ వంచనపై మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసిన అచ్చెన్నాయుడు -జగన్ కపటత్వం, ఓట్ల కోసం ప్రాంతాలమధ్య చిచ్చుపెట్టిన వైనాన్ని తీవ్రస్థాయిలో ఎండగట్టారు. నిజంగా విశాఖ మీద అంత ప్రేమ ఉంటే అటు ఇటు తిరగాల్సిన పరిస్థితి ఎందుకని ప్రశ్నించారు. బంట్లు లేకుండా ఒక్కడుగు ముందుకు వేయలేని జగన్‌రెడ్డి -ఎన్నికల వేళ ఉత్తరాంధ్రపై ప్రేమ వెలగబోస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయకుండా.. కేవలం విశాఖలో భూములు కొట్టేసేందుకే రాజధాని నాటకానికి జగన్‌రెడ్డి తెరలేపాడని దుయ్యబట్టారు. ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలను జగన్‌రెడ్డి మోసం చేస్తూనే ఉన్నాడన్నారు.

ఐదేళ్లలో విశాఖలో రూ.40వేల కోట్ల భూదోపిడీకి జగన్‌రెడ్డి, అతని చెడ్డి గ్యాంగ్ పాల్పడింది. ఓట్ల కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ లబ్ధి పొందుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు కబ్జా చేసేందుకు, ఉక్కు కర్మాగారాన్ని అమ్మేందుకు సిద్ధపడిన మాట వాస్తవం కాదా? అంటూ జగన్‌రెడ్డిని అచ్చెన్నాయుడు నిలదీశారు. నవ్యాంధ్రకు ఆశాకిరణమైన విశాఖ మహానగరాన్ని భూకబ్జాలు, విలువైన ఆస్తుల ఆక్రమణలు, విద్యా సంస్థలు, పరిశ్రమలపై దాడులు, హింస, అరాచకాల ద్వారా ఐదేళ్లలో జగన్ బృందం ధ్వంసం చేసిన తీరును అచ్చెన్నాయుడు ఎత్తిచూపారు. ఇటువంటి విధ్వంసక పాలన సాగించిన జగనే -ఎన్నికలవేళ విశాఖ భవిత, విశాఖ విజన్ అంటూ నయవంచక ప్రకటనలకు తెగబడటం.. ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నవ్వుకుంటున్నారని, ఇకనైనా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన జగన్నాటకాలను మానుకోవాలని అచ్చెన్నాయుడు హితవు పలికారు.



*జగన్‌రెడ్డీ నీ చెత్త జగన్నాటకాలు చూసి జనం నవ్వుకుంటున్నారు. ఐదేళ్లలో విశాఖ విధ్వంసాన్ని సాగించి.. ఇప్పుడు భవిత, విజన్ అంటూ కొత్త డ్రామాలకు తెరలేపుతున్నావు. ఐదేళ్లలో విశాఖలో రూ.40వేల కోట్ల భూదోపిడీకి నువ్వూ, నీ చెడ్డి గ్యాంగ్ పాల్పడలేదా? ఓట్ల కోసం ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం కాదా? విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు కబ్జా చేసేందుకు, ఉక్కు కర్మాగారాన్ని అమ్మేందుకు సిద్ధపడిన మాట వాస్తవం కాదా? నవ్యాంధ్రకు ఆశాకిరణమైన విశాఖ మహానగరాన్ని భూకబ్జాలు, విలువైన ఆస్తుల ఆక్రమణలు, విద్యా సంస్థలు, పరిశ్రమలపై దాడులు, హింస, అరాచకాల ద్వారా ఐదేళ్లలో తాడేపల్లి టీం ధ్వంసం చేసిన తీరు ప్రజలు గమనించలేదనుకుంటున్నావా?. ఇటువంటి విధ్వంసక పాలన సాగించిన నువ్వే -ఎన్నికలవేళ విశాఖ భవిత, విశాఖ విజన్ అంటూ నయవంచక ప్రకటనలకు తెగబడటాన్ని ప్రజలు నమ్ముతారా? హర్షిస్తారా?*

**టీడీపీ హయాంలో పెట్టుబడుల క్యూ**

చంద్రబాబు హయాంలో 39,450 పరిశ్రమలు ఏర్పాటుచేసి 5,13,351 మందికి ఉద్యోగాలు కల్పించిన సంగతి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం జగన్ మర్చిపోయాడేమోగానీ, ప్రజలు మర్చిపోలేదన్నారు. ఐటీలో రూ.1027.86 కోట్ల పెట్టుబడులతో 175 కంపెనీల ద్వారా 30,428 మందికి ఉద్యోగాలిచ్చి ఉత్తరాంధ్ర అభివృద్ధికై బాటలు వేస్తే.. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భూముల అక్రమార్జన చేయడం తప్ప అభివృద్ధి చేసింది శూన్యమని ఎద్దేవా చేశారు. ఒక్క ఐటీ సెక్టార్‌లోనే రూ.54,556 కోట్ల పెట్టుబడులతో 228 కంపెనీలను తెచ్చి 91,054 మందికి ఉద్యోగాలు అవకాశాలు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని గుర్తు చేశారు. కాని జగన్‌రెడ్డి 5 ఏళ్లల్లో ఒక్క కంపెనీ ఒక్క పరిశ్రమను తీసుకురాకపోగా.. ఒక్క ఉద్యోగం కూడా ఇప్పించకపోగా ఏం ముఖం పెట్టుకొని విశాఖలో తిరుగుతున్నాడని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు.

**పెట్టుబడిదారులను తరిమేశారు..**

ప్రత్యేక హోదా వస్తే రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడతాయని ఎన్నికల ముందు చెప్పిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక హోదాపై పోరాడకుండా తన కేసుల మాఫీ కోసం హోదాను తాకట్టు పెట్టాడని దుయ్యబట్టారు. జగన్ పాలనలో అవినీతి, అరాచక, విధ్వంసకరపాలన కారణంగా అసంఘటిత రంగంలో కోటిమంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారని గుర్తు చేశారు. వైసీపీ బెదిరింపులకు భయపడి దాదాపు రూ. 17లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరలిపోవడంతో లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారన్నారు. విశాఖలోని రుషికొండ ఐటీ సెజ్‌లో నాడు తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన 14 కంపెనీలను జగన్‌రెడ్డి తరిమేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ సమస్యను పక్కదారి పట్టించేందుకు విశాఖను రాజధానిగా ప్రకటించి ప్రజలను మభ్యపెట్టే కుట్రకు జగన్‌రెడ్డి తెరలేపారని అచ్చెన్నాయుడు విమర్శించారు.

**ప్రజా రాజధాని అమరావతికి రూపకల్పన**

అందరి ఆమోదంతో ఏపీ రాజధానిగా అమరావతిని ఎంపిక చేసి ప్రపంచ నగరాలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు కృషి చేసిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుల నుంచి 34వేల ఎకరాలు సమీకరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి భవిష్యత్ తరాలకు అందించడాలని చంద్రబాబు సంకల్పించారన్నారు. కాని జగన్‌రెడ్డి కక్షపూరితంగా ప్రజారాజధాని అమరావతిని నిర్వీర్యం చేసి రాష్ట్ర ప్రజల కలలను చెరిపేశాడని ఆగ్రహించారు. ఆంధ్రప్రదేశ్ చిత్రపటం నుంచి రాజధానిగా అమరావతిని చెరిపేయటంతో పాటు 13 ఉమ్మడి జిల్లాల అభివృద్ధిని చంపేశాడని అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.

# మా నిధులు, విధులు దొంగలించిన గజదొంగ జగన్

**- వైసీపీ పాలనలో ఉత్సవ విగ్రహాలుగా స్థానిక ప్రజాప్రతినిధులు**
**- మండిపడ్డ ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్**




**గుంటూరు (చైతన్యరథం):** మా పంచాయతీల నిధులు, విధులు, అధికారాన్ని దొంగలించిన గజదొంగ జగన్ అని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఒకేతాటిపైకి వచ్చి ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. వైసీపీ పాలనలో స్థానిక ప్రజాప్రతినిధులు కేవలం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని అన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన ఇంటింటికి తాగునీటి కలాయి పథకం జల్ జీవన్ మిషన్ పథకానికి వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన "సర్పంచుల ధర్నా" కార్యక్రమంలో వై.వి.బి పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలు పరిష్కరించాలని 16 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వై.వి.బి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంటింటికి త్రాగునీటి కుళాయి పథకమైన "జల్ జీవన్" మిషన్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించకపోవడంతో ఆ పథకం నీరుగా రిందన్నారు. వెంటనే ఆ పథకం పనులు అన్ని గ్రామా ల్లో ప్రారంభించి, ఆ కమిటీకి సర్పంచ్‌నే అధ్యక్షుడిగా నియమించాలని అన్నారు. పంచాయ తీలకు దక్కాల్సిన నిధులను జగన్ రెడ్డి దారిమళ్లించి దోచుకున్నారని ఫలితంగా రాష్ట్రంలోని 12,918 గ్రామాలలోని 3 కోట్ల 50 లక్షల మంది గ్రామీణ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. జగన్ మళ్లీ తిరిగి అధికారంలోకి వస్తే పల్లెలు శిధిలమైపోయని, గ్రామీణ ప్రజలు నాశనమైపోయారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

**జగన్ ఓడితేనే మన మనుగడ : వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు**

రెండు నెలల్లో జరగబోయే ఏపీ అసెంబ్లీ- పార్లమెంట్ ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని జగన్ ఓడితనే మన మనుగడ సాధ్యమని ఏపీ సర్పంచుల అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు వ్యాఖ్యానించారు. పంచాయతీ నిధులు దోచుకున్న వ్యక్తి మరోసారి తన అవినీతి డబ్బుతో ఎన్నికల్లో గెలిచేందుకు ముందుకు వస్తున్నారని అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయనగరం 48వ డివిజన్‌లో శంఖారావం-భవిష్యత్తు గ్యారంటీ

**- పాల్గొన్న నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు**



**విజయనగరం (చైతన్యరథం):** శంఖారావం - బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా విజయనగరం పట్టణం 48వ డివిజన్ లో గాజులరేగ ముత్యాలమ్మపేట, బూడి వీధి, రాజ వీధి, గొల్ల వీధి, శాలి వీధి, అగురు వీధి, పడాల వీధి, మంగలి వీధి, దిగువ వీధి మొదలగు ప్రాంతాలలో నియోజకవర్గ ఇంచార్జ్, తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలందరికి తెలియజేసారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడటానికి ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూస్తున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడే వారిపై అక్రమ కేసులు పెట్టి కక్ష సాధింపు రాజకీయాలు చేయడం తప్ప ప్రజలకు చేసిన మంచి ఏమి లేదని అన్నారు. పరిపాలన చేతకాని అసమర్ధ ముఖ్యమంత్రి వలన రాష్ట్రం అప్పులపాలై ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేక పోతున్నారని, చివరకు రాష్ట్ర సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన అసమర్థ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రాభివృద్ధి ద్వారా సంపద సృష్టించి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తారని, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, అందుచేత మీరందరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం !

**- నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ**



**శింగనమల (చైతన్యరథం):** రాష్ట్రంలో కుంటుబడిన అభివృద్ధిని తిరిగి అభివృద్ధి చేసే సత్తా ఒక్క చంద్రబాబునాయుడుకి మాత్రమే ఉందని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ అన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయకుండా ముఖ్యమంత్రి జగన్ కూల్చివేతలతో పరిపాలన ప్రారంభించి నాశనం చేసినాడని తెలిపారు.మహిళా సంక్షేమ పథకాలు, నీటి కుళాయిలు, బీసీ సంరక్షణ చట్టం, తదితర అంశాల గురించి కర పత్రాలు ఇంటింటికీ శ్రావణిశ్రీ పంపిణీ చేశారు. మహాశక్తి కింద పథకాలు మహిళలు కు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని గ్రామ మహిళలు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువతా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం పేరుతో దగా చేస్తున్న వైసీపీ



**- అధికార పార్టీ అరాచకానికి బలౌతున్న ప్రజలు**

**జమ్మలమడుగు (చైతన్యరథం):** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోచుకోవడమే లక్ష్యంగా పరిపాలన సాగిస్తుందని, సంక్షేమం పేరుతో రూ.10 ఇచ్చి మరో చేత్తో రూ.100 లాగేస్తుందని నియోజకవర్గ టీడీపీ నేత భూపేష్ సుబ్బరామిరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గంలోని మైలవరం మండలం చిన్నకొమెర్ల గ్రామంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి భూపేష్ సుబ్బరామిరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రశ్నించినవారిపై దాడులకు తెగబడుతూ రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమునిపట్నంలో 'మై పస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్' కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర టి.ఎన్. ఎస్.ఎఫ్ అధ్యక్షులు ప్రణవ్ గోపాల్**

**భీమునిపట్నం (చైతన్యరథం):** విశాఖపట్నం పార్లమెంటు, భీమునిపట్నం నియోజకవర్గం జీవీఎంసీ 6వ వార్డు, పి.ఎం.పాలెం సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద యంగ్ లీడర్ విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లొడగల జానకిరామ్ ఆధ్వర్యంలో 'మై పస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్' అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర టి.ఎన్. ఎస్.ఎఫ్ అధ్యక్షులు ప్రణవ్ గోపాల్‌తో కలిసి నూతన ఓటర్లుకు అవగాహన కల్పించారు. తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబుకి మొదటి ఓటు వేసి.. 'రాష్ట్రానికి విజనరీ కావాలి... ప్రిజనరీ వద్దు'.. అని నినాదంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన లీడర్ మరివేముల శ్రీనివాస్, జీవీఎంసీ 6వ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, హర్షా చౌదరి, 6వ వార్డు తెలుగు యువత అధ్యక్షులు నక్క రమణ, సుంకర రాజు, తోటయ్య రెడ్డి,లక్ష్మీ , రెడ్డి, మొదలగు వారు పాల్గొని కరపత్రాలు ఇచ్చి విద్యార్థులుకు, నూతన ఓటర్లకు అవగాహన కల్పించారు.



## టీడీపీ అంటనే బీసీల పార్టీ

**- నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్**



**గుంటూరు తూర్పు (చైతన్యరథం):** టీడీపీ అంటేనే బీసీల పార్టీ అని, వైసీపీ పాలనలో బీసీలు పూర్తిగా అనగదొక్కబడ్డారని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. మంగళవారం టీడీపీ బీసీ డిక్లరేషన్ జయహో బీసీ భారీ బహిరంగ సభకి హాజరైందుకు నియోజకవర్గంలోని కార్యకర్తలతో పాటు గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి నసీర్ భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి బీసీలకు రాజకీయ చైతన్యం కల్పించిన పార్టీ టీడీపీ అని అన్నారు. నాడు చంద్రబాబు బీసీలకు 35% రిజర్వేషన్లు కల్పించారని, అధికారంలోకి వచ్చిన జగన్ వాటిని రద్దు చేశారని అన్నారు.

బీసీ కార్పొరేషన్లని జగన్ రెడ్డి నిర్వీర్యం చేశారని, ఎన్నడూలేని విధంగా వైసీపీ ప్రభుత్వంలో దాడులు పెరిగిపోయాయన్నారు. బీసీ సాధికారత కోసం టీడీపీ- జనసేన కూటమి భవిష్యత్తులో పనిచేయబోతున్నాయని అన్నారు.

# ప్రచారంలో సాంకేతికత..

# వినూత్నంగా టీడీపీ కార్యక్రమాలు

- బాబుతో నేను- వాట్సప్ గ్రూపులో చేర్పించేలా ప్రచారం
- ఇంటింటికీ సూపర్-6 టేబుల్ క్యాలెండర్, బాబుతో నేను పాంప్లెట్స్ పంపిణీ
- శ్రేణులకు దిశా నిర్దేశ్యం చేసిన మాజీ మంత్రి పరిటాల సునీత



**రాప్తాడు (చైతన్యరథం):** ఇప్పటికే జనంలోకి విస్తృతంగా వెళ్తున్న రాప్తాడు టీడీపీ శ్రేణుల్ని సాంకేతికత వైపు మళ్లిస్తూ.. ఇంటింటికీ మరింత ఉత్సాహంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించే విధంగా పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా మాజీ మంత్రి పరిటాల సునీత తన క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. "బాబు ష్యూరిటీ - భవిష్యత్ కు గ్యారంటీ" "బాబు సూపర్ -6" పథకాల ప్రచారం, "బాబుతో నేను" లాంటి విభిన్న కార్యక్రమాల నిర్వహణ గురించి వివరించారు. నియోజకవర్గ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్యనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ బాబుతోనే నేను అనే కార్యక్రమంలో ఒక క్యూఆర్ కోడ్ స్కానర్ తో కూడిన ప్రచార పత్రం ఉంటుందని.. దానిని ఇంటింటికీ తీసుకెళ్లి.. ప్రతి ఒక్కరి మొబైల్ లో స్కాన్ చేయాలని సూచించారు. దీని ద్వారా చంద్రబాబు నాయుడు పాల్గొనే ప్రతి కార్యక్రమం వారికి చేరుతుందన్నారు. అలాగే పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ ఉంటుందన్నారు. అలాగే బాబు సూపర్-6 ద్వారా ప్రతి ఇంటికీ ఎంపిక చేసిన వాలంటీర్స్ వెళ్లి ఆ కుటుంబ సభ్యుల వివరాల్ని నమోదు చేసుకొని, ఆ కుటుంబంలో ఎంతమందికి, ఏ ఏ పథకాల ద్వారా, ఎంతమొత్తం లబ్ది చేకూరుతుందనే విషయం తెలియజేసే టేబుల్ క్యాలెండర్ పంపిణీ చేస్తారన్నారు. ఇవి ప్రతి నిత్యం ఇంట్లో ఉంచుకునేవిధంగా రూపొందించినట్లు చెప్పారు. ఇందులో తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోకు సంబంధించిన వివరాలు, గతంలో చంద్రబాబు చేసిన వాటి గురించి కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన కిట్లను కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్యనాయకులకు అందజేశారు. వీటిని ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత మీదేనని సునీత వారికి సూచించారు.

## రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ- జనసేన పొత్తు

**- పాణ్యంలో గౌరు చరితరెడ్డి ఇంటింటి ప్రచారం**

**పాణ్యం (చైతన్యరథం):** బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ, బాబు సూపర్ 6, డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్లూరు అర్బన్ 20వ వార్డ్ అరుంధతి నగర్‌లో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ-జనసేన పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. టీడీపీ- జనసేన పార్టీలు అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేస్తాం

**- రావుల చెరువు గ్రామంలో పర్యటించిన యువనేత పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో టీడీపీ గెలవడం ఖాయమని, నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేస్తామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యానించారు. బాబు సూపర్ -6 కార్యక్రమంలో భాగంగా ధర్మవరం మండలం రావులచెరువు గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ముందుగా గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. డప్పులు వాయిస్తూ.. బాణా సంచా కాలుస్తూ.. పూల వర్షం కురిపిస్తూ, గజమాలలతో శ్రీరామ్ కు స్వాగతం లభించింది. అనంతరం శ్రీరామ్ ఇంటింటికీ వెళ్తూ సూపర్-6 పథకాల గురించి వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు. గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని.. అలాగే గ్రామానికి డబుల్ రోడ్డు వేయించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు మరికొన్ని సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తెచ్చారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయ్యాక మొదటగా మీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ధర్మవరంలో ఎలాంటి గందరగోళానికి తావు లేదని... కచ్చితంగా ఈ సారి టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## ప్రజల్లో వైసీపీ నమ్మకం కోల్పోయింది



**- కమలాపురంలో పుత్తానరసింహారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరికలు**

**కమలాపురం (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల పట్ల ప్రజలు విసిగిపోయారని, ప్రజల్లో వైసీపీ నమ్మకం కోల్పోయిందని నియోజకవర్గ టీడీపీ నేత పుత్తానరసింహారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం వీఎన్ పల్లి మండలం బుసిరెడ్డి పల్లెలో నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. వారికి పుత్తానరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్... రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని పుత్తానరసింహారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయచోటి మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డు ముస్లింలతో మండిపల్లి ఆత్మీయ సమావేశం

- కొత్తపల్లి ముస్లిం అక్కా చెల్లెళ్లకు అన్నయ్యలా తోడుంటా
- అధికారంలోకి రాగానే గర్భిణీ మహిళల కోసం కొత్తపల్లిలో మెటర్నటీ ఆసుపత్రి నిర్మిస్తా
- టీడీపీ అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి (చైతన్యరథం) :** పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు వివిధ రకాల వాణిజ్య సముదాయాల యాజమానులను ఆత్మీయంగా కలిసి తమ మద్దతును అభ్యర్థించారు. ఇందులో భాగంగా మంగళవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 8వ వార్డులో ముస్లిం మహిళల తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రాయచోటి టీడీపీ పార్టీ అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా బలాన్ని పెంపొందించే విధంగా రాయచోటి పట్టణంలో మున్సిపల్ వార్డులలో విస్తృత పర్యటనలు చేపడుతున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టీడీపీ అభ్యర్థి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డిని ముస్లిం యువత ఘన స్వాగతం పలికారు. సమావేశంలో మండిపల్లి మాట్లాడుతూ.. ముస్లిం మహిళలందరూ సైకిల్ గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించి, తెలుగుదేశం పార్టీని గెలిపించాలని రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంటాయని, ఎటువంటి షరతులు లేకుండా పేద ముస్లిం మహిళల వివాహానికి దుల్హన్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. మరీ ముఖ్యంగా కొత్తపల్లి ప్రాంతంలో నిరుపేద ముస్లిం కుటుంబాలు ఉన్నాయని, గర్భిణీ మహిళలకు ఎటువంటి ఖర్చు లేకుండా ఉచిత మెటర్నటీ ఆసుపత్రిని నిర్మించి కొత్తపల్లిలోని అక్కా, చెల్లెమ్మలకు కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావడం అనివార్యమని తెలిపారు. మహిళలందరూ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఖచ్చితంగా సైకిల్ గుర్తుకు ఓటు వేస్తామని, తమ పూర్తి మద్దతు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి ఉంటుందని, ఈ కార్యక్రమంలో మహమ్మద్ అలీ (కాలా), యూసుఫ్, అబ్బు, అబూబకర్ సిద్దిఖ్, షాహుల్, కరామత్, యం.హెచ్.పి.యస్. సగీర్, ఆసిఫ్, పలువురు ముస్లిం మైనార్టీ యువకులు పాల్గొన్నారు.

## జయచంద్రారెడ్డి విజయం కోసం సమిష్టిగా పనిచేయాలి

**తంబళ్ళపల్లి (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి జయచంద్రారెడ్డి విజయం కోసం పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని మాజీ జెడ్పీటీసీ కొండ్రెడ్డి వ్యాఖ్యానించారు. జయచంద్రారెడ్డికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంగ్రామానికి తక్కువ సమయం ఉన్నందున కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని చేపట్టాలని, టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని శ్రేణులకు సూచించారు. వైసీపీ దొంగ ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని భావిస్తోందని ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# కంసమామగా విద్యార్థుల గొంతునొక్కుతున్న జగన్

- పార్లమెంటు టీడీపీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని)
- విద్యార్థి సంఘర్షణ దీక్షకి సంఘీభావం తెలిపిన శివనాథ్
- నాగశ్రావణ్ కిలార్‌కి మద్దతు తెలియజేసిన శివనాథ్
- సైకో జగన్ దెబ్బకి విద్యార్థుల జీవితాలు చీకటి మయం
- కాలేజీ యాజమాన్యాల దగ్గర సర్టిఫికెట్స్, హాల్ టిక్కెట్స్
- బకాయిలు వున్న ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే చెల్లించాలి



**విజయవాడ (చైతన్యరథం)** : గత ఎన్నికల సమయంలో కాలేజీలు, యూనివర్శిటీల్లో పర్యటించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతానని ప్రగల్భాలు పలికిన ఈ సిఎం జగన్ రెడ్డి...ఫీజు రీయింబర్స్ మెంట్ రద్దు చేసి విద్యార్థుల గొంతునొక్కాడని విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మంగళవారం తూర్పు నియోజకవర్గంలోని ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో మూడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగశ్రావణ్ కిలారు కి కేశినేని శివనాథ్ సంఘీభావం తెలియజేసి...మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా శివనాథ్ మాట్లాడుతూ.. జగన్ మాట తప్పను అంటూ...మాట తప్పటమే అలవాటుగా మార్చుకున్నాడు. విద్యార్థులకు జగన్ మామ అంటూ మాయ మాటలు చెప్పి..ఇప్పుడు కంసమామ లాగా మారి ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకుండా వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నాడు. గతంలో చంద్రబాబు ఫీజు రీయింబర్స్ మెంట్ కాలేజీ యాజమాన్యం ఖాతాలో వేయటం జరిగేది..జగన్ అలా చేయకపోవటం వల్ల విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోవటంతో కాలేజీల యాజమాన్యం అర్థిక పరమైన ఇబ్బందులు పడుతున్నాయి...దీంతో ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్స్,,హాల్ టిక్కెట్స్ ఇస్తామని బెదిరిస్తున్నారు. ఈ సైకో జగన్ ఈ సమస్య మరింత జఠిలం కాకముందే పరిష్కరించి విద్యార్థుల జీవితాలకు ఒక దారి చూపించాలన్నారు. లేకపోతే ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జగన్ ఎన్నికల సమయంలో చెప్పిన మాయ మాటలు ఒక్కొక్కటిగా జనాలకు అర్థమవుతున్నాయి..రాష్ట్రంలో అనేక ప్రధాన సమస్యలు వున్నాయి..వాటిలో ఫీజు రీయింబర్స్ మెంట్ మరో సమస్యగా చేరింది. మిగిలిన సమస్యలా ఈ సమస్యను చూడకూడదు. ఎందుకంటే నెక్స్ మంత్ లో విద్యార్థులకు ఎగ్జామ్స్ వున్నాయి. కాబట్టి ఈ దుర్మార్గపు ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోని విద్యార్థుల జీవితం నాశనం కాకుండా చూడాలన్నారు.. విద్యార్థులు తమ భవిష్యత్తు తీర్చిదిద్దే నాయకుడి కోసం ఎదురుచూస్తున్నారు. విద్యార్థులే కాదు...రాష్ట్ర ప్రజలు మొత్తం రాబోయే ఎన్నికల్లో వారి భవిష్యత్తుతో పాటు..రాష్ట్ర భవిష్యత్తు మార్చే చంద్రబాబు గారిని ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు సంసిద్ధంగా వున్నారు. ఇక చిన్న వయస్సులోనే శ్రావణ్ కిలార్ జీవితాన్ని పక్కన పెట్టి... రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ విద్యార్థుల సమస్యల పరిష్కరం కోసం సాహసోపేతంగా అమరణ నిరాహార దీక్ష చేయటం అభినందనీయమని శివనాథ్ అన్నారు.

శ్రావణ్ కుమార్‌కి సంఘీభావం తెలియజేసిన వారిలో జిల్లా పార్టీ అధ్యక్షులు నెట్టం రఘురామ్ , అమలాపురం పార్లమెంట్ నియోజవర్గ టీడీపీ ఇన్ చార్జ్ హరీష్ బాలయోగి , టీడీపీ స్టేట్ సెక్రటరీ అప్పలనాయుడు , టి.ఎన్.ఎస్.ఎఫ్ జనరల్ సెక్రటరీ పి.చరణ్ యాదవ్, తెలుగు యువత నాయకులు పెద్ది సరసు , సుశీల్ , బండి సాయి రామ్ ..విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు, టీడీపీ కార్యకర్తలు వున్నారు..

## జయహో బీసీ డిక్లరేషన్ సభకు ర్యాలీగా వెళ్లిన కందుకూరు నియోజకవర్గ బీసీలు



- జండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు (చైతన్యరథం)**: మంగళగిరి లో తెలుగుదేశం పార్టీ చేపట్టిన జయహో బీసీ బహిరంగ సభ, బీసీ డిక్లరేషన్ సభను జయప్రదం చేయడం కోసం కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీ సోదర సోదరీ మణులు భారీ సంఖ్యలో బయలుదేరారు. వాహన ర్యాలీని ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని స్వర్గీయ ఎన్టీఆర్, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర చరిత్రలో బీసీల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పాటు బడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న ఎన్టీఆర్ మరియు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలలో అన్ని రకాలుగా బీసీలకు పెద్దపీట వేశారని నాగేశ్వరరావు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో బీసీలు అన్ని రకాలుగా మోసపోయారని వారి నిధులు, హక్కులు కూడా కొల్లాయారని అన్నారు.బీసీలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావాలని టీడీపీ ప్రభుత్వం రాగానే బిసిల కోసం అమలుచేయబోయే అంశాలపై, ఈ జయహో సభలో డిక్లరేషన్ ప్రకటిస్తారని నాగేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ బీసీ జిల్లా అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, వివిధ మండలాల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని బీసీలను మోసం చేసిన జగన్‌రెడ్డి

- జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించిన బీసీ నేతలు

**జగ్గంపేట (చైతన్యరథం)**: రాష్ట్రంలో సగం పైగా ఉన్న బీసీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడని జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పా లని బీసీ నేతలు ప్రశ్నించారు. తెలుగుదేశం, జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా మంగళగిరి లో జరిగే జయహో బీసీ సభకు గోకవరం మండల బిసి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సగం పైగా ఉన్న బీసీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేశాడని బీసీల అభ్యున్నతికి సంవత్సరానికి 15 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో 75 వేల కోట్లు ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా ఖర్చు చేస్తానని జగన్ హామీ ఇచ్చి మాట తప్పాడని బీసీ నాయకులు అన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న రిజర్వేషన్ ను 24 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేశాడని బీసీ నాయకులు అన్నారు. బీసీలు అధికంగా ఉన్న కొన్ని జిల్లాలలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులను ఇన్చార్జులుగా పెట్టుకొని బీసీల అధికారాన్ని లాక్కున్నారని నాయకులు తెలిపారు. గత ఐదేళ్లుగా బీసీలపై



హత్యలు, దాడులు జరుగుతుంటే జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా స్పందించిన దాఖలాలు లేవని నాయకులు తెలిపారు. బీసీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అత్యున్నత స్థానం కల్పించింది ఒక్క టీడీపీ పార్టీనే అని బీసీ నాయకులు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గోకవరం మండలంలోని 14 పంచాయతీకి చెందిన టీడీపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## సర్వేపల్లి నియోజకవర్గంలో మరో భారీ స్కామ్

- గిరిజనుల ఇళ్ల నిర్మాణంలో చేతి వాటం చూపిన కాకాణి అండ్ బ్యాచ్
- ఇళ్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల దోపిడీ... మండిపడ్డ సోమిరెడ్డి

**సర్వేపల్లి (చైతన్యరథం)**: ఎమ్మెల్యేల దోపిడీ కోసమే జగనన్న కాలనీల నిర్మాణం చేపట్టారని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి అండ్ బ్యాచ్ ఇళ్ల నిర్మాణం పేరుతో వందల కోట్ల దోపిడీకి పాల్పడ్డారని ఆయన మండిపడ్డారు. తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో గిరిజనుల కోసం చేపట్టిన ఇళ్ల నిర్మాణాన్ని మంగళవారం సోమిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... జగనన్న కాలనీల్లో కనీస వసతులు లేవని, మండుటెండల్లోనూ వీధులు బురదతో నిండిపోవడం, ఎక్కువ శాతం ఇళ్లు పునాదాలు కూడా దాటలేదన్నారు. కనీసం పిల్లర్లు లేకుండానే ఇళ్ల నిర్మాణం చేపట్టడంతో అవి నాసిరకంగా మారాయన్నారు. తోటపల్లి గూడూరు మండల పరిధిలో 246 ఇళ్ల నిర్మాణ కాంట్రాక్టును కాకాణి గోవర్ధన్‌రెడ్డి శిష్యుడు నరేంద్ర చేపట్టారని, ఇళ్ల నిర్మాణం పేరుతో రూ. 2.90 కోట్లు సేకరించిన నరేంద్ర... ఇళ్ల నిర్మాణాన్ని మధ్యలోనే వదిలి వెళ్లిపోయారని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక,



సిమెంట్, ఇనుము, ఇటుకలు, తలుపులు, కిటికీలు ఇలా అన్నింట్లో దోపిడీకి పాల్పడ్డారని అన్నారు. మంత్రి కాకాణి మాత్రం దేశవిదేశాల నుంచి ఇంపోర్టెడ్ వస్తువులు తెప్పించి ప్యాలెస్ లు కట్టుకున్నారని, పేదలకు మాత్రం చాలీచాలని ఇళ్లను నాసిరకంగా నిర్మించి దోచుకుంటున్నారని సోమిరెడ్డి ధ్వజమెత్తారు. ఇళ్ల నిర్మాణం పేరుతో పేదవాడి వద్ద రూ.30 వేల నుంచి రూ.60 వేల వరకు తీసుకున్న కాంట్రాక్టర్ వత్తాలేకుండా పోయాడని, అమాయక గిరిజనుల ఇళ్ల విషయంలోనూ మానవత్వం లేకుండా దోపిడీకి పాల్పడటం దుర్మార్గమన్నారు. ఓ పది రోజులు ఈ ప్రాంతంలో మంత్రి కాకాణి కాపురం చేయగలడా అని సోమిరెడ్డి ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగిన దోపిడీపై విచారణ జరిపించి కాకాణి గోవర్ధన్, అతని అనుచరులపై చర్యలు తీసుకుంటామని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో 19,20 వార్డులలో భవిష్యత్తు గ్యారంటీ

- సూపర్ సిక్స్ పథకాలను వివరించిన వర్మ

**పిఠాపురం(చైతన్యరథం)**: గొల్లప్రోలు టౌన్‌లో శంఖారావం కార్యక్రమంలో భాగంగా 19, 20 వార్డులలో ఇంటింటికి వెళ్ళి సూపర్ 6 పథకాలు క్యాలెండర్, బాబుతో నేను, బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ మాజీ ఎమ్మెల్యే వర్మ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయంలోనే గొల్లప్రోలు టౌన్ అభివృద్ధికి నోచుకుందని, వైసీపీ ప్రభుత్వంలో నెగ్గిన ఎంపీ, ఎమ్మెల్యేలు నేటి వరకూ ప్రజలకు కనపడలేదని, త్వరలో ఎన్నికలు ఉన్నాయి కాబట్టి లేని పోనీ వాగ్దానాలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే వర్మ



విమర్శించారు. ప్రజలందరూ పొన్నూరు, ప్రజా ప్రతినిధుల మాటలు నమ్మి మోసపోకండి, నిరంతరం ప్రజలు కష్టాలలో, రైతాంగ సమస్యలపై పోరాడుతూ రెండు పంటలకు నీరు అందాలని ప్రభుత్వం నీరు అందించాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో గొల్లప్రోలు టౌన్ కి భూగర్భ డ్రైనేజి నిర్మాణం చేయిస్తామని, పురుషోత్తపట్నం తిరిగి ప్రారంభిస్తాం, ఏలేరు ఆధునీకరణ పనులు చేయించి ముంపు నుండి గొల్లప్రోలు పొలాలను, నగర ప్రజలను కాపాడడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్రా సుబ్బారావు, బస్సా సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, దువ్వా తాతాజీ, కదారి బాబ్జీ, శీరం మాణిక్యం, వెంకటేష్, గుళ్ళ సుబ్బయ్య, దొమ్మేటి మనోహర్, బచ్చుల శౌరి, వెన్నా బాపిరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వణుకుతున్న వారసత్వ నేతలు

# కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విసుర్లు

సంగారెడ్డి: కుటుంబ పాలన సాగించేవారిని అభద్రతాభావం వెంటాడుతుందని, అవినీతిని బయటపెడుతున్నాననే అక్కసుతో కాంగ్రెస్ తనపై విమర్శలు చేస్తోందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. సంగారెడ్డిలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో మోదీ మాట్లాడారు. విదేశాల్లో తెలుగు ప్రజలు కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. "కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కుటుంబ పార్టీలు పాలించాయి. ఆ పార్టీలు ఉన్నచోట ఆయా కుటుంబాలు బాగుపడ్డాయి. దోచుకోవడానికి వారికి ఏమైనా లైసెన్స్ ఉందా? వారసత్వ రాజకీయాలను వ్యతిరేకిస్తున్నా. కుటుంబ పార్టీలవల్ల ప్రతిభ ఉన్నవారికీ అన్యాయం జరుగుతోంది. యువతకు అవకాశాలు దొరకడం లేదు. మీ ఆశీర్వాదాలు, నమ్మకాన్ని వృథా కానివ్వను... ఇది మోదీ గ్యారంటీ" అన్నారు. మేమంతా మోదీ కుటుంబమేనని తెలంగాణ ప్రజలు అంటున్నారు. రాష్ట్ర యువత కలలను సాకారం చేస్తా. 70 ఏళ్లలో కాంగ్రెస్ చేయలేని పనిని పదేళ్లలో చేసి చూపామని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కాంగ్రెస్, భారాస రెండూ ఒక్కటేనని, ఆ పార్టీలు కుమ్మక్కయ్యాయని ప్రజలందరికీ అర్థమైందన్నారు. "కాళేశ్వరం పేరుతో కోట్లు దోచుకున్నారు. తెలంగాణలో భాజపాపట్ల ఆదరణ పెరుగుతోంది. ప్రపంచానికి మనదేశం ఆశాకిరణంగా మారింది. భారత్‌ను సరికొత్త శిఖరాలకు చేర్చాలి. ఇచ్చిన మాట ప్రకారం ఆర్టికల్ 370 రద్దు హామీ అమలు చేశాం. అయోధ్య రామమందిరం నిర్మిస్తామని చెప్పాం. ప్రపంచం గర్వించే రీతిలో రాముడి ప్రతిష్ఠాపన జరిగింది" అని మోదీ వ్యాఖ్యానించారు.



**దక్షిణ భారత్‌కు తెలంగాణ గేట్‌వే**

రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాన మంత్రి మోదీ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రగతికి కేంద్రం తోడ్పడుతుందని చెప్పారు. సంగారెడ్డి జిల్లా పటేల్‌గూడలో పర్యటించిన ప్రధాని రూ.7 వేలకోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ బేగంపేటలో సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ కేంద్రం ఏర్పాటు చేశామని, ఇది దేశంలోనే మొదటిదని తెలిపారు. ఈ కేంద్రం ద్వారా హైదరాబాద్, తెలంగాణకు గుర్తింపు వస్తుందన్నారు. ఏవియేషన్ కేంద్రం స్టార్టప్‌లు, నైపుణ్య శిక్షణకు వేదికగా నిలుస్తుందని వెల్లడించారు.

"140 కోట్ల దేశ ప్రజలు వికసిత్ భారత్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నారు. వికసిత్ భారత్ కోసం మౌలిక సౌకర్యాల కల్పన ఆవశ్యకం. మౌలిక సౌకర్యాల కోసం బడ్జెట్‌లో రూ.11 లక్షల కోట్లు కేటాయించాం. సంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాం. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య అనుసంధానత ఏర్పడుతుంది. దక్షిణ భారత్‌కు తెలంగాణ గేట్‌వేలా నిలుస్తుంది." అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

## కోల్‌కతాలో అండర్‌వాటర్ మెట్రో

### - నేడు ప్రారంభించనున్న ప్రధాని

న్యూఢిల్లీ: కోల్‌కత్తాలో నిర్మించిన అండర్‌వాటర్ మెట్రో టన్నెల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రారంభించనున్నారు. హౌరా మైదాన్-ఎస్ప్లనేడ్ మెట్రో సెక్షన్ వెళ్లే మార్గంలో ఉన్న నది కింద టన్నెల్ నిర్మించారు. కొత్త మెట్రో రూట్‌తో కోల్‌కతాలో రవాణా వ్యవస్థ సులభతరం కానున్నది. సాంకేతికంగా క్లిష్టమైన రూట్లో నిర్మాణాన్ని చేపట్టారు. అండర్‌వాటర్ మెట్రోతో పాటు కవి సుభాష్- హేమంత ముఖోపాధ్యాయ మెట్రో స్టేషన్, తరతాలా-మజేర్‌హాట్ మెట్రో సెక్షన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. కోల్‌కతా నుంచే మోదీ అనేక మెట్రో ప్రాజెక్టులను కూడా ప్రారంభిస్తారు.



# నీటిని వృథా చేస్తే రూ.5వేలు ఫైన్

### - బెంగళూరు హౌసింగ్ సొసైటీ కీలక నిర్ణయం

బెంగళూరు : సిలికాన్ సిటీ ఆఫ్ ఇండియాగా పేరున్న కర్ణాటక రాజధాని బెంగళూరు తీవ్రస్థాయికి చేరుకుంది. కాలనీలకు పదిరోజులకొకసారి కూడా నీటి సరఫరా జరగకపోవడంతో ప్రజలు నీటికోసం అల్లాడిపోతున్నారు. ఇక ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ప్ దోపిడితో సామాన్యులు బేంబేలెత్తిపోతున్నారు. నగరంలోని 25 శాతం మేర నీటి అవసరాలను తీరుస్తున్న నీటి ట్యాంకర్ల యజమానులు కూడా ధరలను అమాంతం పెంచేశారని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.

ఈ క్రమంలో తీవ్ర నీటి ఎద్దడి నేపథ్యంలో నగరంలోని ఓ హౌసింగ్ సొసైటీ కీలక నిర్ణయం తీసుకుంది. పామ్ మెడోస్ సొసైటీ తాగునీటిని దుర్వినియోగం చేసిన వారికి భారీ జరిమానా విధించాలని నిర్ణయించింది. నగరంలోని వైట్‌ఫీల్డ్ ప్రాంతంలో ఈ హౌసింగ్ సొసైటీ ఉంటుంది. నగరంలో నీటి సంక్షోభంలో అత్యంత ప్రభావిత ప్రాంతాల్లో ఇదొకటి. దీంతో సొసైటీలో ఎవరైనా నీటిని వేస్ట్ చేస్తే ఏకంగా రూ.5,000 ఫైన్ విధించాలని నిర్ణయించింది. పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక భద్రతా సిబ్బందిని కూడా నియమించింది.

ఈ మేరకు సొసైటీలోని నివాసితులందరికీ నోటీసులు జారీ చేసింది. నాలుగు రోజులుగా బెంగళూరు నీటి సరఫరా నుంచి నీరు అందలేదని నోటీసుల్లో పేర్కొంది. త్వరలో భూగర్భ జలాలు క్షీణించే ప్రమాదం ఉన్నందున నీటిని ఎవరూ వృథా చేయకండి అని విజ్ఞప్తి చేసింది. గడ్డు పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ప్రతి యూనిట్‌కు నీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నివాసుడు నీటి వినియోగాన్ని 20 శాతం తగ్గించకపోతే అదనంగా రూ. 5,000 ఛార్జీ ఉంటుంది' అని నోటీసుల్లో పేర్కొంది. ఉల్లంఘనలకు పాల్పడితే అధిక జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది.



## మోదీ, యోగిలను చంపేస్తామంటూ బెదిరింపులు

**కర్ణాటకకు చెందిన వ్యక్తి అరెస్ట్**

యూపీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్య నాథ్ లను చంపే స్తానని ఓ వ్యక్తి బెది రింపులకు పాల్ప డ్డాడు. దీంతో పోలీసులు రంగం లోకి దిగి, కర్ణాటకకు చెందిన అతడిని అరెస్టు చేశారు. అతని పేరు మహ మ్మద్ రసూల్ కద్దారే అని యాద్గిర్ జిల్లా ఎస్పీ జీ. సంగీత తెలిపారు. షోరాపూర్ తాలూకాలోని రంగంపేటకు చెందిన రసూల్.. హైదరాబాద్‌లో కూలీ పని చేస్తుంటాడని చెప్పారు. అతడ్ని తాము హైదరాబాద్‌లోనే అరెస్టు చేశామని వెల్లడించారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తులో ఉందని, పూర్తి వివరాలు వెల్లడించలేమని చెప్పారు. కాగా.. నిందితునిపై ఐపీసీ 505 (1) (బి), 25 (1) (బి) సెక్షన్లు, అయుధాల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు షోరాపూర్ పోలీసులు తెలిపారు.



ఇదిలావుండగా.. తన ఫేస్‌బుక్ వాల్‌లో పోస్ట్ చేసిన వీడియోలో కద్దారే ప్రధాని మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అటల్ బిహారీ వాజ్‌పేయిలాగా మోదీ మంచి పాలన అందించడం లేదని, ఆయన కేవలం టీ మాత్రమే అమ్ముతున్నారని ఎద్దేవా చేశాడు. బీజేపీ లేకుండా మీరు ఒంటరిగా వస్తే.. తలపడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మోదీకి సవాల్ విసిరాడు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నరాలు తెగిపోతాయని, కాంగ్రెస్ జిందాబాద్ అని చెప్పుకొచ్చాడు. అంతేకాదు.. ప్రధాని మోదీతో పాటు సీఎం యోగిపై కూడా అభ్యంతరకర పదాల్ని వాడాడు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం నితీష్ నామినేషన్

పాట్నా : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ తన నామినేషన్‌ను ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఎన్నికల అధికారికి మంగళవారం సమర్పించారు. ఈ ఏడాది మే తొలి వారంలో నితీశ్ కుమార్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగియనుంది. నితీశ్‌తో పాటు రబ్రీదేవి(ఆర్జేడీ), సయీద్ షానవాజ్ హుస్సేన్(బీజేపీ), సంజయ్ కుమార్ ఝా(జేడీ-యూ), ప్రేమ్ చంద్ర మిశ్రా(కాంగ్రెస్), సంతోష్ కుమార్ సుమన్(హెచ్ఏఎం-ఎస్), మంగళ్ పాండే(బీజేపీ), రామ్ చంద్ర పుర్వే(ఆర్జేడీ), ఖలీద్ అన్వర్(జేడీ-యూ), రామేశ్వర్ మహతో(జేడీ-యూ), సంజయ్ పాశ్వాన్(బీజేపీ) పదవీ కాలం కూడా మే నెలలో ముగియనుంది.



ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. ఈ నెల 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ మార్చి 14. మార్చి 21వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రస్తుతం బీహార్ అసెంబ్లీలో ఉన్న బలబలాల ప్రకారం.. ఆరు స్థానాలను ఎన్డీఏ కూటమి కైవసం చేసుకునే అవకాశం ఉంది. మిగతా ఐదు స్థానాలు మహాఘటబంధన్ గెలిచే అవకాశం ఉంది. జేడీ-యూకు 45 ఎమ్మెల్యేల బలం ఉంది. అంటే ఈ పార్టీకి రెండు స్థానాలు దక్కే అవకాశం ఉంది. ఇందులో ఒకరు సీఎం నితీశ్ కుమార్. మరో స్థానం మైనార్టీ కమ్యూనిటీ నాయకుడికి వెళ్లే అవకాశం ఉంది.

# కానిస్టేబుల్ నియామక పరీక్ష పేపర్ లీక్

### - పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్‌పర్సన్‌ను తొలగించిన యోగి

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ఎగ్జామినేషన్ పేపర్ లీకేజీ కేసులో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. యూపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ అండ్ ప్రమోషన్ బోర్డు చైర్‌పర్సన్ రేణుకా మిశ్రాను ఆ పదవి నుంచి తొలగించారు. ప్రస్తుతం ఆమెను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచారు. విజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్ కృష్ణకు బోర్డు అదనపు బాధ్యతలు అప్పగించారు.



రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి గత ఫిబ్రవరి 17,18 తేదీల్లో పరీక్షలు నిర్వహించారు. అయితే, పేపర్ లీకేజీ ఆరోపణలు వెల్లువత్తడంతో ఫిబ్రవరి 24న పరీక్షలను రద్దు చేస్తున్నట్టు యోగి సర్కార్ ప్రకటించిరి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించడంతో పాటు ఆరు నెలల్లోగా తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. పేపరు లీకేజీ ఆరోపణలపై దర్యాప్తు బాధ్యతను స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)కు అప్పగిస్తామన్నారు. యూపీ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 48 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరయ్యారు.


టిడిపి & జనసేన బీసీ డిక్లరేషన్
జయహో బీసీ
బీసీలకు
50 ఏళ్లకే
పెన్షన్